

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 133 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 | వెల : 4/-

## ఎడ్యుకేషన్, టెక్నాలజీ రంగాల్లో

# సహకారం

- బ్రిటిష్ హైకమిషనర్‌తో సీఎం రేవంత్ భేటీ... చర్చించిన అంశాలివే
- యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీకారం
- యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలి
- తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్టను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు వివరించిన సీఎం రేవంత్



హైదరాబాద్

భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి - మిగతా3లో



## విపక్షాలకు అవకాశమిస్తే.. చొరబాటుదారులతో బిహార్ నిండిపోతుంది

- కేంద్ర మంత్రి అమిత్ షా
- భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసింది
- బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారు



## దమ్ముంటే జూబ్లీహిల్స్‌లో

# గెలిచి చూపించు

- కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్...
- బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు రెండు పర్యాయాలు బుద్ధి చెప్పారు
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెప్తారు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్ మీద బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తాం


ఖమ్మం

నేటి పేదోడి ప్రభుత్వం సంక్షేమ పథకాలు తెస్తుంటే.. కొంతమంది విషం కక్కుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. పాముకు కోరల్లో విషం ఉంటే, కొందరి నాయకులకు ఒళ్ళంతా విషం ఉంటుందని విమర్శించారు. ఎదులాపురం మున్సిపాలిటీ వరంగల్ - మిగతా3లో



## రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం

- రాహుల్ ఆరోపణలపై ఈసీ రియాక్షన్.. పటాకులే పేలాయంటూ సెటైర్లు
- సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటునూ తొలగించడం లేదు
- "ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ నిష్పక్షపాతంగా పనిచేస్తోంది.



## 100 శాతం ఆధారాలున్నాయ్

- ఓట్ల దొంగలకు రక్షగా.. సీఈసీపై రాహుల్ సంచలన ఆరోపణలు
- ఓట్ల చోరీ గురించి ఈసీ నుంచి మాకు సమాచారం వస్తోంది. చాలా చోట్ల మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారు
- సాఫ్ట్‌వేర్‌ను వాడి.. ఓటర్ ఐడీలను తొలగిస్తున్నారు: రాహుల్ గాంధీ ఆరోపణలు
- "ఈ ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు

## బతుకమ్మ, దసరాకు

# ప్రత్యేక బస్సులు

### ఏడువేల పైచీలుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

- సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ నెల 27 నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం
- బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి సంస్థ సంసిద్ధంగా ఉంది.
- గత దసరా కంటే ఈ సారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం
- రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం.



హైదరాబాద్

బతుకమ్మ, దసరా సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏడువేల పైచీలుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిందని సంస్థ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను నడిపేందుకు సిద్ధం కాగా.. అందులో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక బస్సు సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ నెల 27 నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా - మిగతా3లో



## అఫ్గాన్ ఉగ్రస్థావరంగా మారకూడదు

- "భారత్-అఫ్గాన్ మధ్య సాంస్కృతిక బంధం ఉంది
- ఘర్షణలతో దెబ్బతిన్న దేశంలో శాంతి, స్థిరత్వానికి కృషి చేసే విషయంలో భారత ప్రభుత్వం ఆసక్తిగా ఉంది
- ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ వెల్లడి

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి

- "హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ మాత్రమే కాదు..
- నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది
- నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



హైదరాబాద్:

నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమవుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. "హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ మాత్రమే కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది. నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - మిగతా3లో

## 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల

- పాలు, ప్రాసెస్ చేసిన ఆహారం వంటి నిత్యావసరాలతో పాటు వాహనాలు, బ్యూటీ సేవలు చౌకగా మారే అవకాశం
- ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ రేటింగ్స్ గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడి






## నేపాల్‌లో శాంతి స్థాపనకు అండగా ఉంటాం

- సుశీలా కార్కికి మోదీ హామీ.. ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుంది
- సుశీలా కార్కితో అద్భుతమైన సంభాషణ జరిగింది
- నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం
- శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు మోదీ వెల్లడి


# బక్కపోలా కుమారస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్తీక్ రెడ్డి





**గండిపేట్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం పని చేసే బక్కపోలా కుమారస్వామి నిండునూరేళ్లు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ లు అన్నారు. బక్కపోలా కుమారస్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కార్తీక్ రెడ్డి ఎస్.వెంకటేష్,లు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాము యాదవ్,కొంపల్లి జగదీష్ చిన్న గోల్కొండ విద్యార్థి విభాగం యువకులతో పాటు లాల్ బహదూర్ నగర్ కాలానికి చెందిన ప్రముఖులతోపాటు బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్,బెల్లంపల్లి సోమశేఖర్ రెడ్డి,తిరుమల్ రెడ్డి,టీ వేణుగోపాల్, శ్రీనివాస్ గౌడ్ తో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యాపారి ఇంట్లో భారీ చోరీ, 47తులాల బంగారం.. నగదు,ఖరీదైన విదేశీ వాచీలు ఎత్తుకెళ్లిన దొంగలు







మైలార్‌దేవ్‌పల్లిలో రెచ్చిపోయిన దొంగలు..

**రాజేంద్రనగర్,సెప్టెంబర్18 (సూర్యరేఖ)** నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు రెచ్చిపోయారు.శాస్త్రీపురం కింగ్స్ కాలనీలో ఓ ఇంటిని గుల్ల చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కాలనీకి చెందిన నూరుద్దీన్ కుటుంబ సభ్యులతో కలిసి సౌదీ అరేబియాలో నివాసం ఉంటున్నారు. ఇటీవలే ఇక్కడి వచ్చిన వారు ఆగస్టు 21న కింగ్స్ కాలనీలోని తమ ఇంటికి తాళం వేసి సౌదీకి వెళ్లారు.ఇంటి దాబాపై వాచ్మెన్ పవన్ ఛత్రీ ఉంటున్నాడు.ఈ క్రమంలో బుధవారం రాత్రి ఇంట్లో అలజడి కావడంతో వాచ్మెన్ కిందకు వచ్చి చూడగా అప్పటికే ఇంటి వెనుక వైపు తాళాలు పగు లగొట్టి ఉండడం గమనించాడు.వెంటనే యజమాని బంధువు అస్లాంకు సమాచారం అందించగా వారు వచ్చి చోరీ జరిగినట్టు నిర్ధారించుకుని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో క్లూస్ టీమ్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీ లించారు.సీసీ కెమెరాలు పరిశీలించగా ఆరు నెలలుగా పని చేయడం లేదని తెలిసింది.47 తులాల బంగారం,11 వేల నగదు,ఖరీదైన ఆరు వాచ్లు దుండగులు అపహరించారన్న ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దేశ ప్రధాని నరేంద్రమోడీ భారతదేశాన్ని టూమేక్ ఇండియా ఏ క్లీన్ అండ్ డిసిప్లెన్ కంట్రీగా తీర్చిదిద్దడానికి కృషి





## స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలి..

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాయి బాబానగర్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ ప్రధాని నరేంద్రమోడీ భారతదేశాన్ని టూ మేక్ ఇండియా ఏ క్లీన్ అండ్ డిసిప్లెన్ కంట్రీగా తీర్చిదిద్దడానికి ప్రధాని మోడీ అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. క్లీన్ ఇండియాను సాధించాలన్న సత్సంకల్పంతో 2014 అక్టోబరు 2 న భారత ప్రధాని నరేంద్రమోదీ 'స్వచ్ఛ భారత్'కు శ్రీకారం చుట్టారని బహిరంగ మలవిసర్జనను అరికట్టడం,పారిశు ద్ధ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ మిషన్ ప్రచారాన్ని చేపట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 100 మిలియన్లకు పైగా మరుగుదొడ్లను నిర్మించారన్నారు.6 లక్షలకు పైగా గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహితంగా మారాయని కొనియాడారు.సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మనందరం నరేంద్రమోడీ జన్మదిన వేడుకలకు కానుకగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను స్వచ్ఛ మైలార్ దేవ్ పల్లిగా తీర్చిదిద్దుకోవాలని అందరూ తమ వంతు బాధ్యతగా కార్యకర్తలు నాయకులు స్వచ్ఛతపై కాలనీ బస్తీలలో అవగాహన కల్పిస్తూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని తెలియజేశారు. అదేవిధంగా మన కోసం స్వచ్ఛతపై కృషి చేస్తున్న శానిటేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికి జనార్ధన్,సంతూగౌడ్,రావుల భాస్కర్ వెంకటరమణ నవారు మురళీధర్ రెడ్డి,మన్మోహన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,బొమ్మరాజు నరసింహ అడికె రాజు,శ్రీకాంత్ రెడ్డి,వినయ్ రెడ్డి,గోపాల్ నాయక్,శేఖర్,రామారావు ప్రభుదాస్ కురుమయ్య శంకర్ రెడ్డి జిహెచ్ఎంసి జవాన్ శేఖర్,ఎస్ఎఫ్ఐ ప్రకాష్ మహేందర్ రాంకీ సిబ్బంది రాకేష్ శానిటేషన్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాక్షి జర్నలిస్టు రఘునందన్,ను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** కేశంపేట మండలం సాక్షి జర్నలిస్టు రఘునందన్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పరామర్శించారు.గురువారం షాద్నగర్ పట్టణంలోనీ ఈశ్వర్ కాలనీ లో గల జర్నలిస్ట్ రఘు నివాసానికి చేరుకున్న బీజేపీ నాయకులు పివిఆర్ ప్రమాదానికి కారణమైన విషయాలను అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టు వృత్తిలో ఎంతో ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ వాహనాలను నడిపేటప్పుడు మాత్రం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గాయాల బారి నుండి త్వరగా కోలుకొని ప్రజల పక్షాన పోరాటం కొనసాగించాలని వారు ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుడుముల బాల్ రాజ్, రంగన్న గౌడ్,అనిల్ కుమార్ గౌడ్,తదితరులు పలువురు పాల్గొన్నారు...

## మన ఆత్మగౌరవ కోసం..

## మన పోరాటం.!

హైదరాబాద్ లో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి..


నియోజకవర్గం యూత్ యూత్ విభాగం జనరల్ సెక్రెటరీ


ఆంగోత్ రాజేష్ నాయక్



**షాద్ నగర్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ కోసం గ్రామ,మండలం,నియోజకవర్గాల నుండి భారీ ఎత్తున వచ్చి మహా సభను విజయవంతం చేయాలని నియోజకవర్గం యూత్ యూత్ విభాగం జనరల్ సెక్రెటరీ ఆంగోత్ రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...శుక్రవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరగబోయే తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ మహా సభకు పార్టీలకతీతంగా,రాజకీయ నాయకులు,కుల సంఘనాయకులు,విద్యార్థి సంఘ నాయకులు,ఉద్యోగ సంఘాలు నాయకులు మేధావులు కవులు కళాకారులు పాల్గొనాలని కోరారు.లంబాడిల గురించి తెలియజేశారు. ఆంధ్రప్రాంతంలో గత 70 సంవత్సరాలుగా (1956) మరియు తెలంగాణ ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా (1976) నుండి ఆర్టికల్ 342 అనుసరించి,భారత పార్లమెంట్ ఉభయ సభలలో గిరిజనులు (ఎస్.టి)గా ఆమోదం పొంది,దేశ రాష్ట్రపతి అనుమతితో భారత గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించబడి,రాజ్యాంగ ఫలాలు పొందుతున్న,ఈ తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీలను దాదాపు 64 సంవత్సరాల తర్వాత గిరిజనులు (ఎస్.టి) కాదని,వీరిని జాబితా నుంచి తొలగించాలని రాజకీయ లబ్ధి కొరకు అధికార పార్టీలోని ఎమ్మెల్యే, మాజీ ఎంపీ గిరిజన జాతుల మధ్య చిచ్చు పెట్టడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చిన కూడా స్పందించకపోవడం దురదృష్టకరమ న్నారు. తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ వేదిక అద్వర్యంలో నిర్వహించబడే తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ సభకు రాష్ట్ర నలుమూల నుంచి పాల్గొని,భవిష్యత్ కార్యాచరణను రూపొందించద్యాంలో సహకరించ గలరని కోరుతున్నామన్నారు.రాష్ట్ర జనాభాలో10 శాతంగా ఉన్న గిరిజన జనాభాలో, ఏడు శాతంగా ఉన్న లంబాడీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను,భద్రతను,ఆత్మగౌర వాన్ని హరించాలని చూస్తే సహించేది లేదని జరప తలపెట్టిన,ఈ ప్రతిష్టాత్మక సభకు రావాలని సెప్టెంబర్ 19వ తేదీన జరగబోయే లంబాడీల ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గంటలో 180 సూర్య నమస్కారాలు చేసిన మద్ది శంకర్




అంతర్జాతీయ యోగ బుక్ ఆఫ్ రికార్డులో నమోదుకు ప్రయత్నం..

**మందమర్రి,సెప్టెంబర్18(సూర్యరేఖ)** ఒక్క గంటలో 2160 స్టెప్స్ తో 180 సూర్య నమస్కారాలు పూర్తి చేసి యోగాలో తనకంటూ ప్రత్యేక సుస్థిరస్థానం సంపాదించారు.మందమర్రి పట్టణానికి చెందిన మద్ది శంకర్.గురువారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన యోగా గురువులు ప్రభుత్వ అధికారులు,స్థానిక పురప్రముఖుల సమక్షంలో ఆయన ఈ మైలురాయిని సాధించి,యోగ పేజీలో తనకంటూ ఒక పేజీని కేటాయించుకున్నారు.ఈ సందర్భంగా మద్ది శంకర్ మాట్లాడుతూ...సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో యోగ గురువు ముల్కల్ల శంకర్ శిక్షణలో యోగాను అభ్యసించి,గత కొంతకాలంగా ప్రత్యేకంగా సూర్య నమస్కారాల పైన శ్రద్ధ వహించడం జరిగిందని తెలిపారు.యోగాసనం ప్రాణాయామం మంత్రం,చక్ర ధ్యానం కూడుకుని చేసే సంపూర్ణ సాధన సూర్య నమస్కారాలు అని తెలిపారు.సూర్య నమస్కారాలలో ఉన్న ప్రత్యేకతను చాటి చెప్పాలనే ధృఢ సంకల్పంతో యోగా,సూర్య నమస్కారాల విశిష్టతను మన సింగరేణి ప్రాంతంలో తెలియపరచేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.అదేవిధంగా అంతర్జాతీయ యోగా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కొరకు యోగా గురువులు, ప్రభుత్వ అధికారులు,స్థానిక పురప్రముఖుల సమక్షంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల తహశీల్దార్ పి.సతీష్ కుమార్ శర్మ,ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కోశాధికారి కనపర్తి రమేష్,హిందూ ఉత్సవ కమిటీ నాయకుడు గోవర్ధనగిరి అనంతచార్యులు హాజరై మద్ది శంకర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఈ యోగాలో చిరస్మరణీయమైన మైలురాయి సాధించిన మద్ది శంకర్ ను శాలువాతో సత్కరించి,పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఈ జే.పోశం,యోగా గురువులు ముల్కల్ల శంకర్, రమేష్, బర్ల సదానందం,రేవెల్లి రాజలింగు,మెడికల్ అధికారి డాక్టర్ అద్వైత,స్కోరర్ గంప అనిల్,కార్యక్రమ కోఆర్డినేటర్ షానవాజ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సింగరేణి యోగా క్లబ్ సభ్యులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానాన్ని పెంపొందించేలా విద్యాబోధన సాగాలి





## డీఆర్డీవో మాజీ చైర్మెన్ డాక్టర్ సతీష్ రెడ్డి

**రాజేంద్రనగర్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,విద్యార్థి దశలోనే విజ్ఞానంపై దృష్టి పెట్టాలని డీఆర్డీవో మాజీ చైర్మెన్ డాక్టర్ సతీష్ రెడ్డి అన్నారు.బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీశారదధామం సరస్వతి విద్యాపీఠంలో మూడు రాష్ట్రాల దక్షిణ మధ్య క్షేత్ర శిశుమందిరాల సైన్స్ ఫేర్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సతీష్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక ఆంధ్రప్రదేశ్,తెలంగాణలకు చెందిన సుమారు 350 మంది విద్యార్థిని,విద్యార్థులు వైజ్ఞానిక నమూనాలను తయారు చేసుకొని ప్రదర్శనలో ఉంచారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ..ఇలాంటి సైన్స్ ఫెయిర్ లు విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందిస్తాయన్నారు. చిన్నప్పటి నుంచే విజ్ఞానంపై ఆసక్తిని కలిగి ఉంటే శాస్త్రవేత్తలుగా మారడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ఈ మేరకు ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు.శ్రీ సరస్వతి శిశుమందిర్ లో జరుగుతున్న విజ్ఞాన మేళా సైన్స్ ఫెయిర్ లో పాల్గొనడం సంతోషాన్ని కల్గించిందన్నారు.శిశుమందిరాలలో విలువలతో కూడిన విద్య తోపాటూ సంస్కారం కుటుంబ వ్యవస్థ క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు బోధిస్తారన్నారు.విద్యార్థులు చక్కటి అన్వేషకులు నిర్మాణం కావాలని,ఆలోచనలే అన్వేషణకు దారి తీస్తాయని వ్యాఖ్యానించారు. అందుకోసం నిరంతరం ఈనాటి పరిస్థితులకు అనుగుణంగా ప్రస్తుత వర్తమానంలో ఉన్న సాంకేతికతను టెక్నాలజీని జోడించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుతం అన్ని కూడా అందుబాటులో ఉన్నాయని ప్రపంచాన్నంతయు మనం ఎక్కడ ఏం జరిగిన క్షణాల్లో తెలుసుకుంటున్నాం కాబట్టి మనం కూడా ప్రస్తుతం జరుగుతున్న విషయాలను తెలుసుకుంటూ నూతనత్వాని అన్వేషించాలన్నారు. విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలన్నారు.ఈ కార్యక్రమం ఈరోజు నుంచి మూడు రోజుల పాటు కార్యక్రమం సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో జరుగుతాయని,శనివారం సాయంత్రంతో పూర్తి అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు చామర్తి ఉమామహేశ్వరరావు,దక్షిణ మధ్య ప్రశిక్షణ ప్రముక్ రావు,సూర్యనారాయణ,ప్రాంత సంఘటన కార్యదర్శి పథకమూరి శ్రీనివాస్ రావు,ప్రాంత కార్యదర్శి అనగా వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం..







రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శక్తివంఛన లేకుండా పని చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లో అభివృద్ధి పనుల్లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను తోకల శ్రీనివాస్ రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా,నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యలను దశల వారీగా పరిష్కరించడానికి ఎల్లప్పుడూ కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహమూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ డివిజన్1 ప్రెసిడెంట్ పాండు యాదవ్,శశిధర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,రావుల భాస్కర్,శ్రీకాంత్ రెడ్డి,అనిల్ ముదిరాజ్,సాయి ప్రభాకర్,మన్మోహన్ రెడ్డి,శ్రీకాంత్ ముదిరాజ్, స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

## 5.8 కిలోల మత్తు పౌడర్ పట్టుకున్న ఎస్సై జి.చైతన్య కుమార్ రెడ్డి

- లారీని సీజ్ చేసి కేసు నమోదు చేసిన సబ్ ఇన్స్పెక్టర్



**మాసాయిపేట,సెప్టెంబర్18(సూర్యరేఖ):** మత్తు పదార్థాన్ని తీసుకువస్తున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు చేగుంట సబ్ ఇన్స్పెక్టర్ జి చైతన్య కుమార్ రెడ్డి గురువారం చేపట్టిన వాహన తనిఖీలలో 5.8 కిలోల పాపిస్ట అనే మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సబ్ ఇన్స్పెక్టర్ జి చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సవాల్ పాండే(40),నిలేష్ పాండే(22)లు వారి సొంత రాష్ట్రం నుంచి లారీలో పాపిస్ట అనే మత్తు పదార్థాన్ని రవాణా చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు మాసాయిపేట గ్రామ శివారులోని బాబా రాందేవ్ రాజస్థాన్ దాబా వద్ద చైతన్య కుమార్ రెడ్డి తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేయగా పైన తెలిపిన వ్యక్తులకు సంబంధించిన వాహనం నుంచి సుమారు 5.8 కిలోల పాపిస్తా పౌడరు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్ లో పాల్గొనాలి..

చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి అన్నారు.అత్తాపూర్ డివిజన్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అత్తాపూర్ డివిజన్ రాంబాగ్ రామాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మన పర్యావరణ సంరక్షణ మన చేతుల్లో ఉందన్నారు.అందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు విజయ్ కుమార్ రాజు పైల్వాన్,శశికాంత్,శర్మ,విమల్ శర్మ,శ్రీకాంత్ చారి,భరత్,యాదగిరి రెడ్డి ముఖేష్,బాలకృష్ణ,విజయరావత్,ప్రవీణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా రక్తదానం..






**రాజేంద్రనగర్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** సాటి మనిషి ప్రాణం కాపాడేందుకు ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదానం చేయడం గొప్ప విషయమని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ ఆధ్వర్యంలో ఉప్పర్ పల్లి పీఆర్ ప్యాలెస్ లో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ...ప్రతి రక్తపు బొట్టు దేశం కోసమే అనేది ఢిల్లీ ప్రభు సంకల్పం అన్నారు.ఈ మేరకు తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ మల్లారెడ్డి, సత్యనారాయణ,బొక్క బాలిరెడ్డి బాబూరావు,సోల్జర్ రెడ్డి,వనిత రెడ్డి,షాబాద్,విజయ్,బాలకృష్ణ,శ్రీకాంత్ రెడ్డి,వాసు,జనరల్ సెక్రటరీ ఎస్.రాజశేఖర్ రెడ్డి పవన్,వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి,కవిత,సరిత రెడ్డి, అంబిక,పద్మావతి,స్వప్న రెడ్డి,రాకేష్ గౌడ్,రవికాంత్,విజయ్ యాదవ్, శివ గోపాల్ ముదిరాజ్,వంశీ పుస్తకాల,సుధాకర్ రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

# పోతంశెట్టిపల్లి పాఠశాలలో రెండవ రోజు షీటీమ్స్ మహిళ విద్యార్థులకు అవగాహన




**కొల్చారం,సెప్టెంబర్18(సూర్యరేఖ)** కొల్చారం మండలం పోతంశెట్టిపల్లిలో జరుగుతున్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో ప్రారంభమైనటువంటి ప్రత్యేక శిబిరంలో రెండవ రోజు షీటీమ్స్ ఆధ్వర్యంలో మహిళలు విద్యార్థులు తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో షీటీమ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అయినటువంటి వెంకటయ్య అదేవిధంగా శంకరయ్య హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్ పోలీస్ కానిస్టేబుల్ గారు మహిళా షీటీమ్ సభ్యులైనటువంటి ప్రమీల గారు పాల్గొనడం జరిగింది.వీరు తమ యొక్క ప్రసంగంలో షీటీమ్స్ వాళ్ల యొక్క పరిశోధనలో వచ్చినటువంటి అనేక అమ్మాయిలు వాళ్లకి సంబంధించిన కేసులగురించి కూడా విద్యార్థులకు తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మాయిలు అనుసరించవలసిన జాగ్రత్తలు అదేవిధంగా మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పే వాళ్ళు సూచించడం జరిగింది.మీరు ఎవరికైనా అమ్మాయిలకు ఏమైనా సమస్యలు ఉంటే షీటీమ్ వారు తమ ఫోన్ నెంబర్లు కూడా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుత కాలంలో వచ్చేటువంటి ఇంటర్నెట్ సామాజిక మాధ్యమాల ద్వారా విద్యార్థులు అదేవిధంగా యువకులు అమ్మాయిలు ఏ విధంగా ఇన్స్టాగ్రామ్ లాంటి సాధన ద్వారా మోసపోతున్నారు.

## 24వ వార్డులోని డ్రైనేజీ సమస్యపై పట్టణ అధ్యక్షుడు రామగిరి మహేశ్ విజ్ఞప్తి..



**బెల్లంపల్లి,సెప్టెంబర్18(సూర్యరేఖ)**బెల్లంపల్లి 24వ వార్డులోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సమీపంలో ఉన్న డ్రైనేజీ పాయలో నీరు రోడ్డుపైకి పారిపోతూ,అటుగా ప్రయాణించే ప్రజలకు తీవ్ర అసౌకర్యాలు కలుగుతున్నాయి. దుర్వాసన, బురదతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.తద్వారా ప్రమాదాలు కూడా చోటుచేసుకునే అవకాశం ఉందని,ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు రామగిరి మహేశ్, మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కు ఒక వినతి పత్రం అందించారు.డ్రైనేజీ నీటి ప్రవాహం వల్ల ప్రజలకు అనారోగ్యం సంభవించవచ్చని,వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## తెలంగాణ అంటేనే త్యాగం నౌసిలాల్ నాయక్..



**కామారెడ్డి,సెప్టెంబర్18(సూర్యరేఖ)** తెలంగాణ అంటేనే త్యాగమని,ఎందరో మహనీయుల త్యాగాఫలంతోనే రాచరికపు పాల నుంచి విముక్తి కలిగిందని కామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ అన్నారు. తెలంగాణ విరోచన కోసం ఎందరో మహానీయులు త్యాగఫలం వల్లనే రాచరికపు పాలన నుండి విముక్తి పొందామని ఆయన అన్నారు.కామారెడ్డి నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో అభివృద్ధి సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఉన్నప్పుడు నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగులకు ఒక్క జాబు కూడా ఇవ్వలేదని,నిరుద్యోగులతో వారి జీవితాలతో చెలగాటమాడుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఎందరో విద్యార్థులకు జాబు క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు వచ్చేటట్టు చూశారని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఇల్లు లేని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నామని ఆయన అన్నారు.

# జిల్లా కేంద్రంలో ప్రపంచ వెదురు దినోత్సవం



**కామారెడ్డి,సెప్టెంబర్18(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం10 గంటలకు కామారెడ్డి మేదరి సంఘంలో మహేంద్ర మేదరి సంఘం ప్రపంచ వెదురు దినోత్సవం ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ... కులవృత్తులు చేతి వృత్తులు కరువై రోడ్డున పడుతున్న కులవృత్తులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునే దాఖలు లేవన్నారు.గత కొన్ని సంవత్సరాల క్రితం చిలుకల పంచాంగం చెప్పేవారు, పాముల ఆటలు ఆడించేవారు. పద్మశాలి సాధన సోలు ఆట ఆడేవారు అనేకమైన కుల కురువృత్తులలో అడుగంటి పోయాయని కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి కుల వృత్తులను సంక్షేమ పథకాలు అందించవలసిందిగా బీసీ సంక్షేమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ పుట్ట మల్లికార్జున్, కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమం సంఘం జిల్లా అధ్యక్షులు శివరాములు అరుణ్ కిషన్,కుడుముల బాలరాజ్, మర్రి గంగాధర్,హిందూ సంజీవులు ఊరే లక్ష్మిరాజేందర్ బలరాం నారాయణ నాగరాజు రవి, శంకర్ మహేష్ ప్రకాష్ రాజేష్ పోచయ్య తోపాటు నరేందర్, మహిళా సభ్యురాలు పాల్గొన్నారు.

# అమరవీరులు చూపిన బాటలో నడవాలి

ఎమ్మెల్యే దాన్పాల్ సూర్యనారాయణగుప్త



**కామారెడ్డి,సెప్టెంబర్18(సూర్యరేఖ)** నిజాం నిరంకుశ పాలనలో తమ మాన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వారి త్యాగాలను స్మరించుకుంటూ వారు చూపిన బాటలోనే సాగుదామని ఎమ్మెల్యే దాన్ పాల్ సూర్యనారాయణ గుప్త తెలిపారు.కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ ఆఫీసు నిజాంబాద్ ఆధ్వర్యంలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన హైదరాబాద్ విరోచనా దినోత్సవ మూడవరోజు నాడు ఛాయాచిత్ర ప్రదర్శనకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దాన్పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే దాన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ...సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ విరోచనా దినోత్సవం ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ లిబరేషన్ లో ఏయో నాయకులు పోరాడారు. విషయాలతో పాటు అనేక అంశాలను ఫోటో ఎగ్జిబిషన్లో చూపించారని ఎమ్మెల్యే అన్నారు. అప్పట్లో జరిగిన వివిధ సంఘటనలు ఫోటో ఎగ్జిబిషన్లో తెలియజేయడం అభినందించ విషయమని ఆయన పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు పోరాడిన కొమరంభీమ్ చాకలి ఐలమ్మ,బండి యాదగిరి, భాగ్యరెడ్డి వర్మ కోదాటి నారాయణరావు వందేమాతరం రామచంద్రరావు, తదితరులు ప్రముఖుల ఫోటోలను ఏర్పాటు చేయడంతో ప్రజలు ముఖ్యంగా యువత చరిత్ర గురించి తెలుసుకోవడానికి అవకాశం కలిగిందని ఎమ్మెల్యే సూర్యనారాయణ అన్నారు.

# శంకర్ గౌడ్ నియామకంపై హర్షం




**కామారెడ్డి,సెప్టెంబర్18 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ సీనియర్ నాయకుడు నేమూరి శంకర్ గౌడ్,ను హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్గా నియమించినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో జనసేన పార్టీ జిల్లా ఇన్చార్జి సంతోష్ తెలంగాణ రాష్ట్ర పవర్స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క మల్లేశం అభినందనలు తెలిపారు

## కేజీబీవీ వర్కర్స్ ఛలో హైదరాబాద్ కు తరలిరండి..

టీయు సిఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్.పద్మ




**నారాయణపేట,సెప్టెంబర్18 (సూర్యరేఖ)**అతితక్కువ వేతనాలతో ఎలాంటి ఉద్యోగ భద్రత లేని వెట్టిచాకిరీ చేస్తున్న కెజిబివి పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులు టీయుసిఐ ఆధ్వర్యంలో ఈనెల 22 న,ఛలో హైదరాబాద్ (ఎస్ పిడి కార్యాలయం) ముట్టడికి నారాయణపేట్ జిల్లా కెజి బివి కార్మికులు అధికసంఖ్యలో తరలిరావాలని టీయుసిఐ తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎల్ పద్మ పిలుపునిచ్చారు. సంఘం జిల్లా కమిటీ సమావేశం నారాయణపేట్ జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్ లో అధ్యక్షులు ఎస్.కిరణ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో మాట్లాడుతూ..కెజిబివి పాఠశాల కార్మికులు చాలీచాలని,వేతనాలతో పని చేస్తూ తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.ఏళ్ళ తరబడి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండ పనిచేస్తున్నారు.అయి నా పది, పదిహేను వేలకంటే ఎక్కు వ వేతనాలు ఇవ్వడం లేదని అన్నా రు. ఇట్టి విషయాలు అధికారులకు, ఎం ఎల్ ఏ, మంత్రుల కు కలిసి మొ రపెట్టుకున్న కనీసం మాట్లాడడం లే దు అన్నారు. కావున ఏ సమస్య అ యినా పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతుంది,కాబట్టి అందరూ హైదరాబాద్ ఎస్పిడికార్యాలయంకు తరలి రావాలి అన్నారు.ఈసమావేశంలో టీయుసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము,ఉపాధ్యక్షులు బి. నర్సిములు,కె.కాశీనాథ్,ఏజి బుట్టో,సహాయ కార్యదర్శులు ఎదిరింటి నర్సిములు,రామాంజనేయు లు,సుశాంత్ కోశాధికారి కొలిమి రాములు,కమిటీ సభ్యలు కె.నారాయణ బి.వెంకటయ్య డి.నర్సింహ, అబ్దుల్ ఆంజనేయులు రాములు సలీమ్, సాదిక్ సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైకి పశువులు వదిలితే గోశాలకు తరలిస్తాం..



**బెల్లంపల్లి,సెప్టెంబర్18(సూర్యరేఖ)**బెల్లంపల్లిలో రోడ్లపై పశువులను వదిలితే గోశాలకు తరలిస్తామని మున్సిపల్ కమిషనర్ రమేశ్ హెచ్చరించారు.రోడ్లపై పశువుల సంచారంతో ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మూడు రోజుల్లోగా పశువుల యజమానులు వాటిని తీసుకెళ్లాలని సూచించారు.గోశాలకు తరలించిన తర్వాత వాటిని తిరిగి అప్పగించడం కుదరదని కమిషనర్ స్పష్టం చేశారు.అదే సమయంలో, మున్సిపల్ కమిషనర్‌కు ప్రతిరోజు పౌరుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని బెల్లంపల్లిలో పశువుల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని అదుపు చేయాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు.అందుకే ఈ చర్యలు చేపట్టాల్సి వచ్చిందని రమేశ్ స్పష్టం చేశారు.

## సృష్టికి ప్రతి సృష్టికర్త విశ్వకర్ముడన్న మిత్రకృష్ణ..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్18 (సూర్యరేఖ)** హైదరాబాద్ జియాగూడలోని జాతీయ రహదారి పరాంతంలో గల జైబాబా విశ్వకర్మ బిహార్ సమాజ్ సంగం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మిత్ర అసోసియేట్స్ చైర్మన్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ)హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ... సృష్టికి ప్రతి సృష్టికర్త విశ్వకర్ముడని కొనియాడారు.మనమందరం శ్రమను గౌరవిస్తూ,పనిని పూజలాగా భావిస్తూ,నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సంకల్పం చేసుకోవాలన్నారు.విశ్వకర్మ ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో అభివృద్ధి ఉండాలని కోరుకుంటున్నామన్నారు. జగతికి సృష్టికర్మ అయినటువంటి విశ్వకర్మ జయంతి రోజును ప్రభుత్వమే అధికారికంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలను జరపాలని కోరారు.ఈ సందర్భంగా నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మిత్రకృష్ణ భాగస్వాములైనారు.

# పగటిపూట రెక్కీ రాత్రిపూట దోపిడీ..!









**జల్సాలు,చెడు అలవాట్లు,అధిక సంపాదన..**
**మేకలు,గొర్రెలను దొంగిలిస్తున్న ముఠా అరెస్టు..**
**రూ.7లక్షలు స్వాధీనం.**
**వివరాలు వెల్లడించిన షాద్ నగర్ ఏసిపి ఎస్. లక్ష్మీనారాయణ..**

**షాద్ నగర్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం గొర్రెలు,మేకలను దొంగతనం చేసి మార్కెట్లో విక్రయిస్తున్న ఏడు మంది దొంగలను షాద్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు.షాద్ నగర్ ఏసీపి లక్ష్మీనారాయణ మీడియాకు విడుదల చేసిన వివరాల ప్రకారం... మహమ్మద్ ఫిరోజ్(24), మొహమ్మద్ సోయల్ (24),అబ్దుల్ కలీం (25),షైక్ రహూఫ్(23) మహమ్మద్ జమీర్(26),మహమ్మద్ ఆరిఫ్(25) షైక్ అసదుద్దీన్(22),కోయల్ ఖర్ షైక్(30) మహమ్మద్ ఫిరోజ్ అనే వ్యక్తి డ్రైవర్ గా పనిచేస్తూ స్నేహాలు చేసి జల్సాలు,అలవాటు పడి డబ్బులు సరిపోక తన స్నేహితులైన కరిమ్ సోహన్ రవుఫ్ జామీర్ ఆరిఫ్ మరియు హాసన్,లతో పరిచయం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.అనంతరం 8 మంది కలిసి దొంగతనాలకు వెళ్లేవారన్నారు.ఈ క్రమంలోనే ఫరూక్ నగర్ మండలం చించోడ్ గ్రామ శివారులోని పటేల్ కుంట తండాలో 8మేకలు,ఎల్కిచల గ్రామంలో 23 మేకలు పీర్లగూడ గ్రామంలో రెండు మేకలు,సోలిపూర్ గ్రామంలో 21గొర్రెలు,చౌదర్ గూడ లో 8 మేకలు కొందుర్గు మండలం తంగేడు పల్లి గ్రామంలో 8 మేకలు వెంకిర్యాల గ్రామంలో 8 గొర్రెలు,ఒక మేకపోతు,పుల్కిచర్లలో 8గొర్రెలు పరిగి మండలం లోని నాయికోటి వాడలో 12 మేకలు సుల్తాన్పూర్ లో ఎల్కిచల గ్రామంలో 23 మేకలు,పీర్లగూడ గ్రామంలో రెండు మేకలు, సోలిపూర్ గ్రామంలో 21 గొర్రెలు చౌదర్ గూడలో8 మేకలు,కొందుర్గ మండలం తంగేడు పల్లి గ్రామంలో 8 మేకలు వెంకిర్యాల గ్రామంలో 8 గొర్రెలు,ఒక మేకపోతు,పుల్కిచర్లలో 8 గొర్రెలు పరిగి మండలం లోని నాయికోటి వాడలో 12 మేకలు, సుల్తాన్పూర్ లో 30 గొర్రెలు,దోమ మండలం అయిన ఉదా హరణ రావుపల్లి లో 15 మేకలు,దిర్సంపల్లి తండా లో ఆరు మేకలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

**పగటి పూట రెక్కి..రాత్రి పూట దోపిడీ.!**

వీళ్లు దొంగతనానికి పాల్పడే ముందు ప్రాంతాలను ఉదయం రెక్కీ నిర్వహించి,ఆ తరువాత రాత్రి సమయంలో గ్రామాలలో ఆరు బయట కట్టేసి ఉన్న మేకలను,గొర్రెలను దొంగిలించి,జియాగూడ మండీలో తక్కువ ధరలకు అమ్మి జల్సాలకు పాల్పడేవారని పోలీసులు తెలిపారు.

**దొంగల నుంచి లభించిన నగదు వివరాలు.!**

**వీరి వద్ద నుండి నుండి రూ.2,62,000/-ల నగదు,నాలుగు కార్లు,16 మేకలు,7మొబైల్ ఫోన్స్ లభించినట్లు పోలీసులు మీడియాకు తెలిపారు...**

**ఎలా చిక్కారంటే.?**

7మంది కలసి రెంటుకు తీసుకున్న షిఫ్ట్ కారు ఇన్నోవా క్రిష్ట,ఎర్టిగా కార్,కియా కార్,లలో సెప్టెంబర్ 14న రాత్రి సమయంలో షాద్ నగర్ సోలిపూర్,గ్రామ శివారులోని మరి కొన్ని మేకలు గొర్రెలను దొంగతనం చేద్దామనుకొని ఒక కియా ఇన్నోవా కార్లో ఏడు మంది రాగా పోలీసులు అనుమానంతో వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి 7మందిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటకు వచ్చిందని పోలీసులు తెలిపారు. శంషాబాద్ డిసిపి రాజేష్ పర్యవేక్షణలో సాగిన ఈ విచారణ సిపిఎస్ డిసిపి ముత్యంరెడ్డి, అడిషనల్ డీసీపీ పూర్ణచంద్రరావు,శంషాబాద్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్,శ్రీలక్ష్మి,ల నేతృత్వంలో విచారణ కొనసాగింది.షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ పట్టణ సీఐ విజయ్ కుమార్ డిటెక్టివ్ సిఐ వెంకటేశ్వర్లులో ఆధ్వర్యంలో ఎస్సైలు పవన్ కుమార్,అవినాష్ బాబు శ్రీనివాస్ భూపాల్ శివారెడ్డి సిబ్బంది కుమార్, మహేందర్ జాకీర్ నవీన్ రమేష్ రవి భీమయ్య రవీందర్ కరుణాకర్ మోహన్ లాల్ జాకీర్ రాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# నిజాంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు







**స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించిన జిల్లా ఎస్పీ..**

**నిజాంపేట,సెప్టెంబర్18(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్,ను గురువారం వార్షిక తనిఖీలలో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీడి.వి.శ్రీనివాస రావు,ఐపీఎస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ పరిశు భ్రత,సిబ్బంది బ్యారక్స్,స్టేషన్ రికార్డులు పరిశీలించారు.సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని,స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ.కు సూచించారు.విలేజ్ పోలీస్ అధికారులకు తాము కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన ఉండాలని,గ్రామ పెద్దలతో యువతతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు.స్టేషన్ పరిధిలో గల కేడి, సస్పెక్ట్ రౌడీలను తరచూ చెక్ చేసి ఆన్లైన్‌లో నమోదు చేయాలని అనుమానితులను పాపిలోన్ డివైస్ ద్వారా చెక్ చేయాలని ఆదేశించారు.ఆస్తి సంబంధిత నేరాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్గా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని,సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని సూచించారు.స్టేషన్ రికార్డులైన పార్ట్ 1-5 పెండింగ్ లేకుండా చూసుకోవాలని పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు.సైబర్ నేరాల నివారణకు స్కూల్స్, కళాశాలలు,పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ అనుమానాస్పద వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు.బ్లూకోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్‌ను తనిఖీ చేయాలని డయల్-100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చిన సిసిటిఎన్ఎస్ 2.0,పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్ హెచ్ఆర్ఎంఎస్,ఈ-సాక్ష్య,టెక్ డాటం ఐఆర్ఎడి దర్పణ్, సిఇఐఆర్, సైబర్ క్రైమ్ టూల్స్ సిడిఆర్,సిఇఐఆర్ పోర్టల్,పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్,బాడీ ఓన్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి,నేరాల నియంత్రణలో వినియోగించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని,ఎవరికైతే ఏ విధులు కేటాయించబడతాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విదుల పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్,రామాయంపేట సీఐ వెంకట రాజాగౌడ్ ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి,స్థానిక ఎస్ఐ రాజేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి దశదినకర్మకు ఆర్థిక సాయం..



**నిజాంపేట,సెప్టెంబర్18(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన బండారి చిన్నక్క ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల మృతి చెందింది.గురువారం ఆమె దశదినకర్మ సందర్భంగా విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు చల్మెటి భాగ్యలక్ష్మి నరేందర్,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దిరాంరెడ్డి,జాల పోచయ్య,గరుగుల సుధాకర్,గెరిగంటి బాబు,కొమ్మటఅమర్,కోమ్మట స్వామి,కాలనివాసులు బండారి యాదగిరి, బండారి ఎల్లస్వామి,బండారిమోహన్,తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం.!

**మాజీ ఉప సర్పంచ్ తో కలసి సీఎం సహాయనిధి..**
**చెక్కులు అందజేసిన కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి..**




**షాద్ నగర్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన అబ్బి మణెమ్మ, అబ్రహం అనే లబ్ధిదారులకు గ్రామ మాజీ ఉప సర్పంచ్ అబ్బి సుందరయ్యతో కలసి కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల నర్సింలు,మాజీ డిప్యూటీ సర్పంచ్ సుందరయ్య,శేఖర్,శంకర్,కుక్కల ఆంజనేయులు బిక్షపతి,యువకులు,గ్రామస్తులు ఉన్నారు.

## రూ.10 లక్షలతో నూతన భూగర్భ డ్రైనేజీ పనులు..

**నెమలి అనిల్ కుమార్**





**ఉప్పల్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ జామా మస్జీద్ వద్ద గత పది సంవత్సరాల నుండి ఎదుర్కొంటున్న సమస్య శాశ్వత పరిష్కారం కానుంది.సుప్రీమ్ టైలర్స్ నుండి జమ మస్జీద్ ముందుగా స్ట్రీట్ నెంబర్ -6లోని నూతన బాక్స్ డ్రైన్ వరకు 10లక్షలతో నూతన భూగర్భ డ్రైనేజీ పనులు అతిత్వరలో ప్రారంభం కానునట్లు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు.ఎన్నో సంవత్సరాల నుండి ఎదుర్కుంటున్న సమస్య కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కారం అవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి తెలంగాణ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పిఎస్ఎన్. చౌదరి ఎండీ.మన్నన్ ఎండీ.పాషా ఎండీ.రషీద్ ,యాదగిరి శ్రీశైలం వెంకటేష్ గౌడ్,ఎండీ.నదీమ్ తదితర స్థానికులు పాల్గొన్నారు.

# కాప్రా చెరువును పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిమల్కాజ్ గిరిఎంపీ ఈటల రాజేందర్





ఉప్పల్,సెప్టెంబర్18(సూర్యరేఖ)కాప్రా చెరువును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్,లు స్థానికులతో కలిసి గురువారం పరిశీలించడం జరిగింది.అక్కడ తూము ద్వారా నీరు బయటకి పోతున్నాయని వారు ఎమ్మెల్యే ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.ఇరిగేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్వంత నిధులతో తూము ముపియ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీజేపీ నాయకులు స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రేగళ్ల సతీష్ రెడ్డి



ఉప్పల్,సెప్టెంబర్18(సూర్యరేఖ) హైదరాబాద్ తొలి మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి బొంతు కమలమ్మ సంవత్సరికం కార్యక్రమం చర్లపల్లి వారి నివాసంలో జరిగింది.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వీరనారాయణరెడ్డి, తదితరులు పాల్గొని కమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు.


## రూ.70 లక్షలతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్



ఉప్పల్,సెప్టెంబర్18 (సూర్యరేఖ) చిల్కానగర్ డివిజన్ లోని బ్యాంక్ కాలనీలో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి సుమారు రూ.70 లక్షలతో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...బ్యాంక్ కాలనీ నుండి రూ.70 లక్షలతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ సుమారు 10 నుంచి 12 కాలనీల వర్షపు నీరు పోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని కాంట్రాక్టర్ పనుల నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని, ఇంజనీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ.రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్,శ్యామ్,బంటీ అసోసియేషన్ అధ్యక్షులు గఫూర్,సెక్రెటరీ సందీప్ భూషణ్, కాలనీ సభ్యులు వెంకటేశం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో ఉప్పల్ డివిజన్ కు రూ.11.13 కోట్ల నిధులు మంజూరు

**సీఎంకు ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి**




ఉప్పల్,సెప్టెంబర్18(సూర్యరేఖ)ఉప్పల్ డివిజన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మరోసారిరూ.11.13 కోట్ల నిధులు మంజూరైనట్లు ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి గురువారం తెలిపారు. మంజూరైన నిధులు కేటాయింపుల విషయమై వివరాలను కార్పొరేటర్ వివరించారు. నల్ల పొచమ్మ దేవాలయం రోడ్డు శాంతినగర్ లో బాక్స్ కల్వర్ట్ నిర్మాణం కోసం రూ.85 లక్షలు సత్యనగర్‌లో ఎల్ టీ కల్వర్ట్ వద్ద బాక్స్ కల్వర్ట్ నిర్మాణం కోసం రూ.85 లక్షలు, హిందూ స్మశాన వాటిక నుండి భరత్ నగర్,మాల బస్తీ వరకు1200 మి.మీ.డయా పైప్ లైన్ వేసేందుకు రూ.కోటి 25 లక్షలు,ఓల్డ్ ఉప్పల్‌లో సీవరేజ్ డ్రెయిన్‌ల రీమోడలింగ్ కోసం రూ.90 లక్షలు, పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ లేన్,వెంకటేశ్వర కాలనీ రాఘవేంద్ర కాలనీలలో సీవరేజ్ డ్రెయిన్‌ల వేసేందుకు రూ. 40 లక్షలు పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ లేన్ లోని లక్ష్మారెడ్డి కాలనీలో దెబ్బతిన్న సీసీ రోడ్‌ను వేసేందుకు రూ.64 లక్షలు సంతోషి మాత ఆలయం నుండి కావేరినగర్ కల్వర్ట్ వరకు దెబ్బతిన్న సీసీ రోడ్డు వేసేందుకు రూ.కోటి 60 లక్షలు,కృష్ణా కెమికల్స్ నుండి ఇరిగేషన్ నాలా లక్ష్మీనారాయణ కాలనీ శ్రీరామనగరపురం వరకు సీసీ రోడ్ నిర్మాణం నీటి నిల్వ సమస్య తొలగింపుకు రూ.60 లక్షలు ఉప్పల్ పాత గ్రామంలో దెబ్బతిన్న సీసీ రోడ్ వేసేందుకు రూ.కోటి15 లక్షలు,వరంగల్ హైవేకు కనెక్ట్ అయ్యే ఇంటర్నల్ రోడ్లలో యాక్సెస్ రోడ్లు వేసేందుకు రూ.79 లక్షలు,వెంకటేశ్వర టెంపుల్ కమాన్ నుండి స్వరూప్ నగర్ వరకు పైప్‌లైన్ ట్రెంచ్ పునరుద్ధరణకు రూ.42 లక్షలు,భరత్ నగర్,శ్రీరామకాలనీ,కావేరినగర్ లలో సీసీరోడ్లు వేసి నీటి నిల్వ తొలగింపుకు రూ.కోటి 20 లక్షలు,సూర్యనగర్ కాలనీలో దెబ్బతిన్న రోడ్లు వేసేందుకు రూ.48 లక్షలు తదితర కాలనీల అభివృద్ధి పనులకై నిధులు మంజూరైనట్లు కార్పొరేటర్ వివరించారు.నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఉప్పల్ డివిజన్ అభివృద్ధి కోసం ఎప్పుడూ నిధులు అడిగినా మంజూరు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఉప్పల్ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె తెలిపారు.

## రామంతాపూర్ లో బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**



ఉప్పల్,సెప్టెంబర్18 (సూర్యరేఖ) రామంతపూర్ డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర,జిల్లా పార్టీ పిలుపు మేరకు,భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షంలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మెడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ రామంతపూర్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఉప్పల్ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కోకన్వీనర్ వేముల తిరుపతయ్య ఆధ్వర్యంలో రామంతపూర్ చిన్న చెరువు పాండురంగ స్వామి దేవాలయ ఆవరణలో జరిగింది.పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాడుక లేని మొక్కలు,చెత్త తొలగించి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్,బండారు వెంకటరావు,జగన్ యాదవ్, కాపర్తి మోహన్ కృష్ణ,తాళ్ల బాలకృష్ణగౌడ్, కల్మకల లింగం,పడిగం నగేష్,దయాకర్ రెడ్డి, బొడ్డుపల్లి ముత్యం రాంబ్రహ్మం,తమ్మల రవి,వీణ, శీలం సుధా వెంపటి రామ్ రాజ్,మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బాలాజీరాం స్వరూప్,కొంపెల్లి ఉపేందర్ బొడ్డుపల్లి ఆనంద్,జక్క పర్వతాలు,రావుల బీరప్ప తదితర నాయకులు,రాష్ట్ర ,జిల్లా నాయకులు మహిళలు డివిజన్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాధారం గ్రామంలో లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీ ఎన్. ఎస్.ఎస్.శిబిరం ప్రారంభం..




ఉప్పల్,సెప్టెంబర్18 (సూర్యరేఖ) మేడ్చల్,మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం మాధారం గ్రామంలో లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీ ఎన్. ఎస్.ఎస్.ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది.ప్రిన్సిపాల్ పి.జయంతి రెడ్డి,ఎన్. ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం.ప్రశాంత్ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్,ఎన్.ఎస్.ఎస్. సభ్యుడు పాల్గొన్నారు. శిబిరంలో స్వచ్ఛభారత్,చెట్ల నాటకం,మెడికల్ క్యాంపులు,రక్తదానం,వ్యసన నిర్మూలన, సేవ్ గర్ల్ చైల్డ్ అవగాహన వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు,వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నాచారం బాబానగర్ కాలనీ డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి

**మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**



ఉప్పల్,సెప్టెంబర్18 (సూర్యరేఖ)మల్లాపూర్ 5వ డివిజన్ పరిధిలోని నాచారం బాబా నగర్ లో అనునిత్యం డ్రైనేజీ సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.డ్రైనేజీ శాశ్వత పరిష్కారం చేయాలని,నూతన డ్రైనేజీ పైపులైన్ వేయించాలని మల్లాపూర్ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ను కాలనీ వాసులు,కాలనీ నాయకులు దృష్టికి తీసుకువచ్చారు.ఆయన గురువారం బాబానగర్ లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు.ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ సమస్యకు శాశ్వత శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో మల్లాపూర్ మైనార్టీ అధ్యక్షులు ఫసీదున్ మల్లాపూర్ ఎస్సీసెల్ అధ్యక్షులు మనోహర్,హెచ్ ఆర్.మోహన్ కాలనీ,వాసులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై దృష్టి లోపించిన టౌన్ ప్లానింగ్,ట్రాఫిక్,లాఅండ్ ఆర్డర్ పోలీస్,లు




నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్18(సూర్యరేఖ) ఉదయం 10 గంటలకు అప్పుడప్పుడే వ్యాపార సముదాయాలు తెరుచుకొంటున్నాయి.ఇంతలో ట్రాఫిక్ మొబైల్ వాహనం రోడ్ల ప్రక్కన చిరు వ్యాపారాలను, అప్పుడే తీరుస్తున్న దుకాణాలను టార్గెట్ చేస్తూ చలానాలు విధిస్తున్నారు.ట్రాఫిక్ పోలీసుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.హెూటల్స్ వద్ద రోడ్లపై అడ్డగోలుగా వాహనాలు నిలిపిన ట్రాఫిక్ పోలీస్,లకు కనబదు.సాయంత్రం అయ్యిందంటే గుడిమల్కాపూర్ పరిసర ప్రాంతాలలో గల వైన్స్,బార్ల వద్ద పార్క్ చేసిన వాహనాల వాళ్ళ నడవడానికి దారి ఉండదు.మహిళలు నడవాలంటే తగి తూలుతున్న తాగుబోతులను చూసి భయాందోళనకు గురి అవుతున్నారు. బార్లు,వైన్స్ వాళ్ళనుండి ట్రాఫిక్ పోలీసులకు పోలీసులకు నెలవారీ మామూళ్లు ఉన్నాయా మరి అందుకే ఇటుపక్క కనపడరాని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మరో పక్క ఉదయం నుండి రాత్రి వరకు ఏపి ట్రేడర్స్ ఇరు వైపులా రోడ్డు ఆక్రమణ పోలీస్,లకు కనబడదా,వాళ్ళేమైనా ప్రభుత్వనికి అధికారులకు చుట్టాలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ట్రాఫిక్ పోలీస్,లను ప్రశ్నిస్తే అకారణంగా తమ వాహనాలకు చలానాలు విధిస్తారని,పోలీస్,లు అక్రమ కేసులు పెడతారని ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు.ట్రాఫిక్ పోలీస్ లు,లాఅండ్ ఆర్డర్ పోలీస్,లు ప్రజకు సున్నితంగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే విదంగా ప్రజలతో సత్ సంబంధాలు ఉండాలని కోరుకుంతున్నారు. ఉన్నతాధికారులు చొరవ చూపి రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా రహదారుల పై ఇరువైపులా అడ్డగోలుగా పార్క్ చేసిన వాహనాలను తొలగించాలని ట్రాఫిక్ పోలీస్,లు లాఅండ్ ఆర్డర్ పోలీస్, లను కోరుతూ,రోడ్డుకు ఇరువైపులా గల ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ విభాగం తొలగించాలని ప్రజలు కోరుకొంటున్నారు.

## రామాయంపేట పట్టణంలో బతుకమ్మ సంబరాల సన్నాహాలు..



**రామాయంపేట,సెప్టెంబర్18(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని వెంకన్నగారి చెరువు వద్ద బతుకమ్మ పండుగ వేడుకలకు సంబంధించి సన్నాహాలు జోరుగా కొనసాగుతున్నాయి.చెరువు కట్టపైకి వచ్చే మహిళలు సౌకర్యంగా పూల బతుకమ్మలు నిమజ్జనం చేయగలిగేలా ప్రత్యేకంగా మెట్లు తయారు చేయడంపై మున్సిపల్ సిబ్బంది పట్టు పట్టారు.ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా భారీ సంఖ్యలో మహిళలు చెరువుకు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకే భద్రతా చర్యలతో పాటు సౌకర్యాల కల్పనకు ముందస్తుగానే పనులు ప్రారంభించారు.విద్యుత్ దీపాలు,త్రాగునీటి సదుపాయం చెరువు పరిసరాల్లో శుభ్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని మున్సిపల్ అధికారులు తెలిపారు. పట్టణ ప్రజలందరూ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకునేలా మున్సిపాలిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోందని పేర్కొన్నారు.పట్టణంలో బతుకమ్మ వేడుకలు మరింత వైభవంగా, భక్తి శ్రద్ధలతో జరగాలని మున్సిపల్ సిబ్బంది ఆకాంక్షిస్తున్నారు.

## చేవెళ్ళ మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం రంజిత్‌రెడ్డికి శుభాకాంక్షల తెలిపిన నాయకులు



**రంగారెడ్డి,సెప్టెంబర్18(సూర్యరేఖ)** గురువారం చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి,సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ,ఎగ్గిడి కృష్ణ కురుమ,ఉండెల బాబురావు తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అందరూ బాగుండాలని కోరుకునే వ్యక్తిత్వం,అందర్నీ చిరునవ్వుతో పలకరించే తత్వం.కల్మషం లేని వ్యక్తి,చెరగనిచిరునవ్వు,చెదరని ఆత్మవిశ్వాసం,మాట ఇస్తే తప్పనితనం పేదల గురించి ఆలోచించే తత్వం ఇవ్వన్నీ కలబోసిన నాయకుడు రంజిత్ రెడ్డి వారు ప్రజా సేవలో కొనసాగాలని అని వారు ఆకాంక్షించారు.

## విద్యుత్తు శాఖ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి..

**సిఎండి ముషారఫ్**

**సమస్యల పరిష్కారం కోసం ప్రజల ముందుకు బస్తీ బాట..**




**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 18(సూర్యరేఖ)** విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులకు గురికాకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల ముందుకు బస్తీ బాట కార్యక్రమం ద్వారా వస్తున్నామని టిజిఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి అన్నారు.గురువారం విద్యుత్ శాఖ అధికారులు సమస్యలు తెలుసుకోవటానికి చేపట్టిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్లోని శివరాంపల్లి సెక్షన్,రాజేంద్రనగర్ సెక్షన్ లో పర్యటించారు.క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకొని వెనువెంటనే సమస్యలను పరిష్కరించుట కొరకు ఈ బస్తీబాట కార్యక్రమాన్ని ప్రతి వారంలో మూడు రోజులు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. శివరాంపల్లి గ్రామంలో పర్యటిస్తూ తక్కువ ఎత్తులో ఉన్నటువంటి ఎల్టి లైన్లను ఏబి కేబుల్,11కెవి 33కెవి లైన్లను భూగర్భ కేబుల్ తో మార్చడానికి కావలసిన ఎస్టిమేషన్లను వెంటనే తయారుచేసి సాంకేతిక అనుమతులను పొంది పనులను ప్రారంభించవలసిందిగా విద్యుత్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వారు విద్యుత్ ఇంజనీర్లు,సిబ్బందిని అన్నివేళలా వినియోగదారులకు అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యుత్తును అందించేలా కష్టపడి పని చేయాలని సూచించారు.అదేవిధంగా రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ హైకోర్టు భవన స్థలంలోని విద్యుత్ లైన్ల తొలగింపు పనులను ఆయన పర్యవేక్షించారు.ఈ పర్యటనలో టిజిఎస్పీడీసీఎల్ ఆపరేషన్ డైరెక్టర్ నరసింహులు,రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ సూపర్ఇంటెండింగ్ ఇంజనీర్ డిఎస్ మోహన్,రాజేంద్రనగర్ డివిజనల్ ఇంజనీర్ పి. రత్నాకర్ రావు,రాజేంద్రనగర్ సబ్ డివిజనల్ ఇంజనీర్ జి.సత్యనారాయణ,రాజేంద్రనగర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.దుర్గాప్రసాద్,శివరాంపల్లి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్.నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం"ఆరోగ్యంగా ఉందాం

**రామేశ్వరంలో స్వచ్ఛ భారత్ నిర్వహించిన బీజేపీ నాయకులు..**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**రామేశ్వరం పర్యటనలో దేవాలయ అభివృద్ధిపై అధికార పార్టీ పైన బీజేపీ విమర్శనాస్త్రాలు**





**షాద్ నగర్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** సెప్టెంబర్ 17న నరేంద్రమోదీ జన్మదినం పురస్కరించుకొని 15 రోజుల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు బీజేపీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగానే నిన్న నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గురువారం ఫరూఖ్ నగర్ మండల అద్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రామేశ్వరంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్బంగా అందే బాబయ్య మాట్లాడుతూ... పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని,మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా చేయగలమని అందుకు మనం ఆరోగ్యంగా ఉంటూ మన పరిసరాలు కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. నరేంద్రమోదీ పుట్టినరోజు వేడుకల్లో బాగంగా పుణ్యక్షేత్రం అయిన రామేశ్వరంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమని ప్రధానిగా ఎన్నికైన తర్వాత మోదీ స్వచ్ఛ భారత్ పేరుతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని,వాటితో ఎంతో మార్పు వచ్చిందని పేర్కొన్నారు. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... మోదీ 75వ పుట్టిన రోజును పురస్కరించుకొని బీజేపీ పార్టీ నిర్వహిస్తున్న సేవ పక్షంలో బాగంగా గురువారం ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రామేశ్వరంలో స్వచ్ఛ భారత్ నిర్వహించడం జరిగిందనీ,కానీ ఇక్కడికి వస్తే ఎన్నో భక్తుల అసౌక్యాలు,అధికార పార్టీ డొల్ల తనం బయట పడిందని తెలిపారు. రోడ్లు డ్రైనేజీ పారిశుద్ధం వీధిలైట్లు,సీసీ రోడ్లు,మంచినీటి సౌకర్యాలు ప్రతి ఒక్కటి ఈ మాత్రం అభివృద్ధి జరగ లేదని హిందూ దేవాలయాల పైన ఇంత వివక్ష ఎందుకని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు షేరీ విష్ణువర్ధన్ రెడ్డి,ఎంకనోళ్ల వెంకటేష్,ఇసునాతి శ్రీనివాస్,హరిబుషణ్,దోడల వెంకటేష్,పసుల ప్రశాంత్,మిద్దె గణేష్,విట్యాల నర్సింహ శివశంకర్, వినోద్ నాయక్ బోయకుర్మయ్య కృష్ణా హనుమంత్ బలరాజ్ గౌడ్ రమేష్ గౌడ్,నర్సింలు రాజునాయక్ రంగయ్యగౌడ్ లక్ష్మణ్ చారి కృష్ణాజి కొమురయ్య యాదవ్ కసోజి శివ, పాండురంగ రెడ్డి సురేష్బాబు ఆనంద్ మల్లేష్ చంటి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 69వ స్కూల్ గేమ్స్ స్థాయి క్రీడా పోటీలు







**పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.**

**క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు..**



**షాద్ నగర్/ఫరూక్ నగర్,సెప్టెంబర్18 (సూర్యరేఖ)** క్రీడల్లో రాణించిన వారికి విద్యా ఉద్యోగాలలో మెండుగా అవకాశాలు ఉంటాయని తద్వారా బంగారు భవిష్యత్తు ఉంటుందని నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.మండల పరిధిలోని ఇండియన్ హైట్స్ పాఠశాలలో యందు గురువారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి హాజరయ్యి మండల విద్యాధికారి మనోహర్,తో కలిసి మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు.మండల వ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన విద్యను అభ్యసిస్తున్న సుమారు 550 మంది విద్యార్థులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటున్నరన్నారు. అండర్-14 మరియు అండర్-17 విభాగాలలో కబడ్డీ,ఖోఖో వాలీబాల్ తదితర క్రీడల టోర్నమెంట్ మరియు విధానంలో ఎంపిక పోటీలు జరుగుతాయని మండల విద్యాధికారి తెలియజేశారు.మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18,మరియు19 తేదీలలో క్రీడా పోటీ ఎంపికల్లో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికితీయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశం. గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ ప్రతిభను రుజువు చేసుకునేందుకు ఇది మంచి వేదిక అని పేర్కొన్నారు.క్రీడలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాయనే సదుద్దేశంతో మండల స్థాయిలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో షాద్‌నగర్ నియోజకవర్గానికి రెండు ఆధునిక క్రీడా స్టేడియాలు మంజూరయ్యాయి. క్రీడారంగానికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తోంది. పాఠశాలల్లో చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు జిల్లా రాష్ట్రస్థాయిలో క్రీడారంగాలలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం అన్ని రకాలుగా క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయిని కరేందర్ మార్కెట్ కమిటీ డిప్యూటీ చైర్మన్ బాబర్ ఖాన్,కాంగ్రెస్ నేతలు శ్రీకాంత్ రెడ్డి,బాలరాజ్,రాయికల్ శ్రీనివాస్ వద్యల నరసింహారెడ్డి ఖదీర్ ఆన్సర్ హాజిపల్లి సుదర్శన్ లింగారెడ్డిగూడ,నందిగామ సురేష్ కుమార్, అంజి యాదవ్,షాద్ నగర్ జోన్ సెక్రటరీ వి. బాలయ్య సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు జగదీష్ లక్ష్మణ్ సంగీత సుజాత శ్రీలత చంద్రశేఖర్ రవికుమార్ నర్మద రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంబాగ్ ప్రాంత శ్మశాన వాటిక పరిరక్షణ సంఘం నూతన అధ్యక్షుడుగా రాజు ఉస్తాద్ పహల్వాన్..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ ఇబ్రహీంబాగ్ ప్రాంత శ్మశాన వాటిక పరిరక్షణ సంఘం నూతన అధ్యక్షుడు సిరుగుమల్లె రాజు ఉస్తాద్ పహల్వాన్ ఎన్నికన్నారు.ఇబ్రహీంబాగ్ లో శ్మశాన వాటిక పరిరక్షణ కోసం నూతన కమిటీలో ఉపాధ్యక్షులుగా వినాయక దయానంద్,సురేందర్ పటేల్,ప్రధాన కార్యదర్శిగా వీఎస్.రాజు,జాయింట్ సెక్రటరీగా రాకేశ్ పటేల్,కోశాధికారులుగా పరుశురాం యాదవ్ ప్రశాంత్ వి.శ్రీనివాస్,లు ఎన్నికయ్యారు.

# సందర్శనకు వెళ్తే..విద్యార్థి సంఘాల ప్రవేశానికి అడ్డుకట్ట ఎందుకు






**విద్యార్థులకు ఎన్నో సమస్యలు ఉన్నాయని పక్క సమాచారం..**
**ఏ సమస్య లేకపోతే లోపలికి ఎందుకు అనుమతించారు..**
**ప్రశ్నించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్.!**

**షాద్ నగర్,సెప్టెంబర్ 18(సూర్యరేఖ)** కమ్మదనం తెలంగాణ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో సమస్యలు ఉన్నాయని,పక్కా సమాచారం వచ్చిన నేపథ్యంలో విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ పాఠశాలను సందర్శించడానికి వెళ్లారు. అయితే వాచ్మెన్ అడ్డుకోవడంతోపాటు,ప్రిన్సిపాల్ కూడా స్పష్టంగా లోపలికి అనుమతి లేదని తేల్చి చెప్పారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ సమస్యలు లేకుంటే లోపలికి ఎందుకు అనుమతించట్లేదు.? అని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడమే విద్యార్థి సంఘాల ఉద్దేశమని అలాంటి సంఘాలను అడ్డుకోవడం అనేది విద్యా హక్కులను అణచివేయడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం నిజంగానే అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థి సంఘాల సందర్శనలను ఎందుకు నిరోధిస్తున్నారని ఆకాష్ నాయక్ ప్రశ్నించారు. విద్యార్థి సమస్యలపై చర్చించాల్సిన సమయంలో సంఘాల పై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం సరికాదని ఆయన హెచ్చరించారు.విద్యార్థుల కోసం పోరాడే సంఘాలను అడ్డుకుంటే ప్రజలు మౌనం వహించరు.తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.గట్టి గుణపాఠం చెప్పేందుకు విద్యార్థి సమాజం సిద్ధంగా ఉందని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు.

# సమిష్టిగా పర్యావరణ మార్పులను ఎదుర్కొందాం

**భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ మహాపాత్ర**
**ఉద్యానరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావంపై జాతీయ సదస్సులో పిలుపు..**
**జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరు..**








**రాజేంద్రనగర్,సెప్టెంబర్18(సూర్యరేఖ)**పొంచి ఉన్న పర్యావరణ మార్పులను సమిష్టిగా ఎదుర్కోవాలని,అప్పుడే మానవాళిని వ్యవసాయ, ఉద్యాన రంగాలను కాపాడుకోగలమని భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ మహాపాత్ర అన్నారు.ముఖ్యంగా చిన్న,సన్నకారు రైతంగంపై పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పర్యావరణ మార్పులు కేవలం రైతాంగాన్ని ప్రజలనే కాకుండా వాతావరణ శాఖను సైతం ఇబ్బంది పెడుతుందని,అందుకు దీటైన వ్యూహాల తో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విద్యాలయం,ఉద్యాన శాఖ, నాబార్డ్,ఎర్త్ సైన్సెస్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహి స్తున్న ఉద్యానరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావం అనే అంశంపై ములుగులోని ఉద్యాన విశ్వవిద్యాలయం వేదికగా 18,19తేదీలలో నిర్వ హిస్తున్న జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథి గా హాజరై ప్రసంగించారు. వాతావరణ అంచ నాలు ప్రస్తుతం 40 నుంచి 50 శాతం మాత్రమే ఉన్నాయని,మల్టీ ఫోర్కాస్ట్ మోడల్స్ తో దీన్ని అధికమిస్తామని ఆయన అన్నారు.మారుమూలలో ఉన్న చిన్న,సన్నకారు రైతుకు సైతం ఈ మార్పుల ప్రభావం తట్టుకునే తరుణోపాయాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. పూర్తిస్థాయి పర్యావరణ మార్పులు ప్రస్తుతం కనిపిస్తున్నాయని అనుగుణంగా సాగులో మార్పులు,తగిన విధానాలు,పంటల ఎంపికలలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్లోబల్ యాక్షన్,లోకల్ ప్రొడక్షన్ పద్ధతిలో పంటల సాగు జరగాలని కోరారు. పర్యావరణ మార్పులు వాతావరణానికి సంబంధించిన ప్రతి చిన్న అంశాన్ని ఎప్పటికప్పుడు దేశంలోని ప్రతి పౌరునికి అందేలా చూడాలని తెలిపారు. పర్యావరణ మార్పులను తట్టుకొని నాణ్యత,అధిక దిగుబడి నిచ్చే పంట రకాల వైపు పరిశోధనలు ముమ్మరం చేయాలి.ప్రతి వ్యక్తికి పర్యావరణ మార్పుల్లోని ప్రతి అంశాన్ని అర్థమయ్యేటట్టు అందించే ప్రయత్నం భవిష్యత్తులో జరగాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన అన్ని పరిశోధనలు విధానాలు దేశ ఆహార భద్రత కోసమే జరిగాయని,దేశ పోషక భద్రత కోసం అందరు పని చేయాలని,అందుకు తగిన విధివిధానాలు రూపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి,అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషనర్ ఎం.రఘునందన్ రావు తెలిపారు.ఈ లక్ష్యానికి పర్యావరణ మార్పులు అడ్డుగా ఉన్నాయని, పరిష్కరించే ప్రయత్నాలు చేయాలని కోరారు. వాతావరణశాఖ,సాంకేతిక నిపుణులు శాస్త్రవేత్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. పర్యావరణ ఉద్యానరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు అవకాశం ఉన్న ప్రతి సాంకేతిక, పరిశోధన అంశాన్ని రైతులకు చేరవేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం,ఉద్యాన శాఖ, విశ్వవిద్యాలయం కలిసి రైతులకు ఎప్పటికప్పుడు చేదోడు వాదోడుగా ఉండి పర్యావరణ పర్యావరణ మార్పుల ప్రభావాన్ని జయిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో నిపుణులు రూపొందించిన ఇంట్రడక్టరీ అగ్రికల్చర్ మెటీరియాలజీ అనే టెక్స్ట్ బుక్ బుక్ ఆఫ్ అబ్స్ట్రాక్ట్ ను ప్రముఖులు విడుదల చేశారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష,నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ కే. ఉదయభాస్కర్,బోర్లాగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏషియా రీజనల్ ప్రోగ్రాం లీడర్ డాక్టర్ ప్రమోద్ కుమార్ అగర్వాల్,వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్, ప్రముఖవాతావరణశాఖ ఉద్యాన నిపుణులు, శాస్త్రవేత్తలు,పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో ఓబీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం





**రామాయంపేట,సెప్టెంబర్18(సూర్యరేఖ)** రాష్ట్ర పార్టీ ఓబీసీ పిలుపు మేరకు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రాథమిక పాఠశాల వద్ద శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు.అలాగే బీజేవైఎం నాయకులు ప్రశాంత్ గౌడ్,బాసం అనిల్,దయానంద రెడ్డి సందీప్ భరత్ తదితరులు చురుకుగా పాల్గొని పాఠశాల ప్రాంగణంలో చెత్త తొలగింపు,పరిశుభ్రత పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం..ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్ పట్ల చైతన్యంగా వ్యవహరించి,పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్ దువ్వెనపల్లి నాగరాజు,ఓబీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు చింతల శేఖర్,మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ చిన్నమైల శ్రీనివాస్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథం, టౌన్ ప్రెసిడెంట్ అవినాష్ రెడ్డి,శంకర్ గౌడ్,సీనియర్ నాయకుడు వెలుముల సిద్ధరాములు ,తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు డ్రైరేషన్ కిట్లు పంపిణ..




**రామాయంపేట,సెప్టెంబర్18 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో విశ్వ ప్రగామి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గురువారం 200 వరద బాధిత కుటుంబాలకు డ్రైరేషన్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవలి రామాయంపేట పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వరదల తర్వాత వచ్చిన సవాలుతో,ఈ కష్ట సమయంలో వారికి సహాయపడటానికి నిత్యవసర సరుకులు అందించడం జరిగిందన్నారు.డ్రైరేషన్ కిట్లలో బియ్యం,పప్పులు మరియు ఇతర ప్రధాన వస్తువులతో సహా నిత్యవసర సరుకుల కిట్లు బాధిత కుటుంబాల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో చాలా సహాయపడతాయన్నారు.ఈ క్లిష్ట కాలంలో వారికి ఉపశమనం మరియు ఓదార్పునిస్తాయని విశ్వప్రగామి ట్రస్ట్ సంస్థ ఏరియా మేనేజర్ మోజెస్ మరియు సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ రవి అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ప్రదీప్, సుధీర్ రాజాచంద్ర, స్థానిక నెల్సన్ వరద బాధితులు పాల్గొన్నారు.

## విద్యుత్ డిమాండ్ ను అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం..

**క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం బస్తీ బాట కార్యక్రమం..**
**మైలార్ దేవ్ పల్లిలో పర్యటించిన సీఎండి ముషారఫ్**




**రాజేంద్రనగర్ సెప్టెంబర్18(సూర్యరేఖ)** విద్యుత్తు వినియోగదారుల డిమాండ్ అనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ తెలిపారు.గురువారం విద్యుత్ శాఖ చేపట్టిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ నరసింహులు, రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ఈ శ్రీరామ్మోహన్, రాజేంద్రనగర్ డివిజన్ డిఈ పి.రత్నాకర్ రావు,లతో కలిసి మైలార్ దేవ్ పల్లి సెక్షన్ పరిధిలోని వినాయక నగర్ లో పర్యటించి సమస్యలను పరిశీలించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా సీఎండీ ముషారఫ్ మాట్లాడుతూ...విద్యుత్ వ్యవస్థలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానం చేసి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు.ప్రజలు స్థానికంగా ఉన్న విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని,వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఈశ్వర్ ప్రసాద్,అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్,లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ లో విద్యార్థుల బాపూ బాట ర్యాలీ..




**ఉప్పల్,సెప్టెంబర్18(సూర్యరేఖ)**ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు గాంధీజీ సూక్తులు,మహితోక్తులు, నినాదాలతో జాతీయ జెండాలతో..ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులతో "బాపూ బాట" ర్యాలీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రామంతాపూర్,సెయింట్ పయస్ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ డిప్యూటీ డైరెక్టర్ రమావత్ సైదా, ఎన్ఎస్ఎస్ సెల్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఇ.విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్,ఎన్ఎస్ఎస్ పిఓ జల్దా విశ్వనాథ్ కుమార్, ఇతర పిఓలు సాయిలక్ష్మి ప్రశాంత్ ప్రీతి నవీన్,లు, కళాశాల అధ్యాపకులు డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ డా.జి.తిరుపతయ్య,కె.గీత,డా.ఎస్ యమునారాణి,డా.పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు ,డా.ఆర్.చంద్రసాగర్ మరియు వాలంటీర్లు ర్యాలీలో పాల్గొన్నారు.

# వెల్జర్ల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**నీటి సమస్యను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లిన పాఠశాల యాజమాన్యం.!**

**షాద్ నగర్,సెప్టెంబర్ 18(సూర్యరేఖ)** వెల్జర్ల పాఠశాలను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సందర్శించారు. నీటి సమస్యను పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాఠశాలకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయుటలో తప్పకుండా తనవంతూ సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఫరుక్ నగర్ మండలం వెల్జర్ల గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పర్యటించారు. పాఠశాలలో ఉన్న నీటి సమస్యను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి వివరించారు పాఠశాల యాజమాన్యం మరియు గ్రామస్తులు. సమస్యను విన్న నవీన్ రెడ్డి వీలైనంత త్వరగా విద్యార్థులకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తానని పాఠశాల యాజమాన్యానికి



విద్యార్థులకు హామీ ఇచ్చారు. నూతనంగా నిర్మించిన శివాలయంలో ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శివరాజ్ గౌడ్,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి కాకునూరు మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి,పోమలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు నాయకులు నాగిళ్ళ వెంకటేష్,డాక్టర్ రవీందర్,సంతోష్ నాయక్ రఘు గౌడ్,యాదగిరి లక్ష్మయ్య యాదయ్య మహేష్ వెంకటేష్ సందీప్ శ్రీశైలం సత్తి రెడ్డి, యుగంధర్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా పక్షోత్సవాల సందర్భంగా స్వచ్ భారత్ కార్యక్రమం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** భారత ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజును పురస్కరించుకొని సేవా పఖ్వాడ 2025లో భాగంగా సేవాపక్షం 2025 సేవా పక్షోత్సవాల సందర్భంగా గుడిమల్కాపూర్ డివిజన్ సేవా పక్ష కన్వీనర్ గోదా లక్ష్మీకాంత్ యాదవ్,కో కన్వీనర్లు జోనకుంటి మధుసూదన్,మనీష్ తురైత్ మరియు ఓబిసి మోర్చా పర్యవేక్షణలో స్వచ్ భారత్ కార్యక్రమంను డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ ఆర్య సమాజ్ కమిటీ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా పక్ష గోల్కొండ జిల్లా కన్వీనర్ పారసాని వెంకటేష్ బోడి అన్నుయాదవ్,నిరంజన్ బాబు రాధాకృష్ణ కట్టా నర్సింగ్,ప్రభువు పూజారి,అక్కర శంకర్, నరసింహ చారి,ప్రమోద్ కుమార్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పోతంశెట్టిపల్లి పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం..



**కొల్చారం,సెప్టెంబర్18 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి పాఠశాలలో బుధవారం నుండి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ కె.హుస్సేన్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ..ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. ఎ.న్ఎస్ఎస్ వల్ల కలిగే కార్యక్రమాలను ఆయన వివరించారు. జాతీయ భవం,క్రమశిక్షణ,శ్రమ పట్ల అవగాహన, కలుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థి దశలో నుండి ఎన్ఎస్ఎస్ వాలంటరీ ప్రయోగాన్ని సమాజ సేవ కోసం అవగాహన కలుగుతుందన్నారు.ఎన్ఎస్ ఎస్ వల్ల జరిగే కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరంలో విద్యార్థులకు కావలసిన ప్రయోగాలను. చెప్పడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్ రాజేష్,దుర్గాప్రసాద్, కారోబార్ దుర్గయ్య గ్రామ పెద్దలు,పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక స్థలం కాపాడాలని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలసిన రాజు ఉస్తాద్ బృందం

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్18 (సూర్యరేఖ)** గోల్కొండ ఇబ్రహీంబాగ్ ప్రాంత శ్మశాన వాటిక పరిరక్షణ సంఘం అధ్యక్షుడు సిరుగుమల్లె రాజు ఉస్తాద్ పహల్వాన్ పాలక మండలి సభ్యుల బృందంతో తెలంగాణ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ.. ఇబ్రహీంబాగ్ లో 17ఎకరాల గైరాన్ భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టిఎస్ఐఐసి)కి గత ప్రభుత్వం కేటాయించిందని,కాగా ఈ కేటాయించడాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని,ఈ భూమిని స్మశాన వాటికగా వాడుతున్నామని,దీన్ని ఇతరులకు లీజుకు ఇవ్వడం అన్యాయమని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని దృష్టికి తీసుకెళ్లి శ్మశాన వాటిక స్థల కేటాయింపును రద్దుకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలాని



ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అట్టి స్థలాన్ని కమిటీకి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అధికారులతో చర్చించి చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారని రాజు వస్తాద్ తెలిపారు. మంత్రిని కలసిన వారిలో కమిటీ ఉపాధ్యక్షులు వినాయక దయానంద్ సురేందర్ పటేల్,ప్రధాన కార్యదర్శి వీఎస్. రాజు జాయింట్ సెక్రటరీ రాకేశ్ పటేల్ కోశాధికారులు పరుశురాం యాదవ్ ప్రశాంత్ వి.శ్రీనివాస్,లు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా నిర్వహించిన సేవా పత్వాడ్ కార్యక్రమం

**కామారెడ్డి సెప్టెంబర్18(సూర్యరేఖ)** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని బస్ స్టాప్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. అక్కడ పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించి శుభ్రంగా చేయడం జరిగింది. మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నీలం చిన్న రాజులు మాట్లాడుతూ...నరేంద్రమోడీ భారత ప్రధానిగా భారతదేశ ప్రతిష్ట ప్రపంచ వ్యాప్తంగా పెంచారని,ప్రధాని పదవికి వన్నె తెచ్చారని అన్నారు. తాజాగా భారత ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ తగ్గించడం వల్ల ఎంతో మంది పేదవారికి మధ్యతరగతి ప్రజలకు కొనుగోలు ధరలు తగ్గే అవకాశం ఉందని,ఇది పేద ప్రజలను ఎంతో ఉపయోగకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ లో కేంద్ర ప్రభుత్వం లక్ష ఇరవై తొమ్మిది వేల రూపాయలు ఇస్తుందని అన్నారు. నరేంద్రమోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామని అన్నారు. బాన్సువాడ



నియోజకవర్గ పరిధిలో అవినీతి పెరిగిపోతుందని, అధికార మదంతో అధికార దుర్వినియోగం చేస్తున్నారని,ఇసుక మాఫియా వలన ప్రభుత్వానికి గండి పడుతుందని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని,రానున్న రోజుల్లో వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందని ప్రజా సమస్యలపై ఎలాంటి రాజీ లేకుండా పోరాటం చేయాలని, అవినీతిపరులను దోషులుగా ప్రజా కోట్లలో నిలబెట్టాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్లి నరేంద్రమోడీ పథకాలను వివరించాలని కోరారు.

## ఘనంగా ముగిసిన నమో వాలీబాల్ టోర్నమెంట్

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్18(సూర్యరేఖ)** భారత ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజును పురస్కరించుకొని సేవా పఖ్వాడ 2025లో భాగంగా గుడిమల్కాపూర్ డివిజన్ శివబాగ్ ప్రాంతంలోని తాళ్లగడ్డ రాజా లింగయ్య కబ్బాడి స్టేడియంలో బిజెపి సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ ఆధ్వర్యంలో నిర్వహించిన నమో వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గౌతమ్ రావు,అతిధులుగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి,బద్దం మహిపాల్ రెడ్డి,హైదరాబాద్ సెంట్రల్ బుల్లితెర




రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎం.లంకాల దీపక్ రెడ్డి,దేవర రాజేశ్వర్తో పాటు పలువురు అధికారులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, విజేతలను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

## విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్, సెప్టెంబర్18 (సూర్యరేఖ)** విశ్వకర్మ జయంతి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ లోని వర్మ బైక్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ మహర్షి పూజా,అన్నదాన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో నిర్వాహకులు ఇంద్రజీత్ వర్మ,ప్రేమజీత్ వర్మ,వికాస్ వర్మ,పిఎస్ఎన్ చౌదరి,టిల్లు ముదిరాజ్,ఆకాశ్ వర్మ,ప్రకాష్ వర్మ, ముకేష్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దళితులు ఆర్థికంగా రాజకీయంగా వేడుకబడి ఉన్నారు..

**ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన నాయకుడు పుర్ర మహేష్**



**కొల్చారం,సెప్టెంబర్18 (సూర్యరేఖ)** రాష్ట్రంలో దళితులు ఆర్థికంగా రాజకీయంగా అత్యంత వెనుకబడి ఉన్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన నాయకులు పుర్ర మహేష్ మాదిగ అన్నారు, దళితుల అభివృద్ధికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి పనిచేయాలలి. స్వతంత్రం వచ్చి79 సంవత్సరాలు అయినప్పటికీ, కొల్చారం మండలలో ఇప్పటివరకు జడ్పిటిసి ఎంపీపీ పదవికి నోచుకోని దళితులు,ఈసారి వచ్చే ఎన్నికల నోటిఫికేషన్లో ఎస్సీ రిజర్వేషన్లు కల్పిస్తూ జడ్పిటిసి ఎంపిపి, పదవులు దళితులకు వచ్చే విధంగా చూడాలని,ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ దళితులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బందు కంటే ఎక్కువ అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల అందిస్తామని చెప్పారు. చివరికి రాజీవ్ యువ వికాసం పేరుతో అప్లికేషన్లు తీసుకున్నారు.కానీ అది దరఖాస్తుల తోనే ఆగి పోయింది. అన్నిటికీ మించి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎటు పోతున్నాయో ఎవరికీ తెలియదు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా,వృద్ధులకు వితంతులకు 4000 పింఛన్లు అతి తొందరలో మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం,అసైన్మెంట్ భూములకు సంపూర్ణ పట్టాలు కల్పించాలి,కేంద్ర ప్రభుత్వం ఫుట్వేర్ డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఇండస్ట్రీ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేయాలి..పక్క రాష్ట్రాలు అయిన తమిళనాడు,కర్ణాటక వేలాది కోట్ల రూపాయల తోలు పాదరక్షలు ఎగుమతుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయం అర్జిస్తున్నాయి. ఎస్సీ ఎస్టీ అట్టడుగు వర్గాల ప్రజలకు సంబంధించిన విద్యార్థులకు నాణ్యమైన విద్య,అందించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేస్తున్న అన్నారు.

## బెల్లంపల్లి ఆటో స్టాండ్ సమస్యపై సబ్ కలెక్టర్ పరిశీలన..

**తమ డ్రైవర్లకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్,కు విన్నపించిన యూనియన్ నాయకుడు కట్టరామ్ కుమార్**



**బెల్లంపల్లి,సెప్టెంబర్18(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తాలో గత 30 ఏళ్లుగా కొనసాగుతున్న ఆటో స్టాండ్ సమస్య మళ్లీ తలెత్తింది. గతంలో నూతన కూరగాయల మార్కెట్ పనుల నిమిత్తం 150 మంది ఆటో డ్రైవర్లు స్థలాన్ని కోల్పోయి రోడ్డుపైన పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నూతన ఫ్రూట్ మార్కెట్ పనుల కారణంగా ఆటో స్టాండ్ మధ్యలో రోడ్డు నిర్మాణం చేస్తామని అధికారులు ప్రణాళికలు వేస్తుండటంతో మరోసారి 500 మంది ఆటో కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై ఆటో యూనియన్ నాయకులు సబ్ కలెక్టర్ మనోజ్‌కు ఫిర్యాదు చేయగా,ఆయన స్వయంగా కాంటా చౌరస్తాకు వచ్చి స్థలాన్ని పరిశీలించి దారి మార్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్‌కుమార్ మాట్లాడుతూ...ఆటో డ్రైవర్ల కన్యాయం చేయొద్దు,30 ఏళ్లుగా కొనసాగుతున్న ఆటో స్టాండ్‌ను శాశ్వతంగా ఏర్పాటు చేయాలి"అని సబ్ కలెక్టర్‌ను కోరారు. సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని యూనియన్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ ఆటో యూనియన్ కమిటీ సభ్యులు ఐదు మండలాలకు వెళ్లే ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# విప్లవ వీరుల ప్రేరక మంత్రంగా నిలిచిన మదన్ లాల్ ధింగ్రా జయంతి వేడుకలు

**మందమర్రి,సెప్టెంబర్18(సూర్యరేఖ)** విప్లవ వీరుల ప్రేరక మంత్రంగా నిలిచి వలసవాద వ్యతిరేక కార్యకర్తగా భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడిన విప్లవకారులలో ఒకరుగా గుర్తింపు పొందిన మదన్ లాల్ ధింగ్రా జయంతి వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో గురువారం మాజీ కార్గిల్ యుద్ధ వీరుడు,ప్రస్తుత సింగరేణి ఎస్అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్వాల్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమర యోధుడు మదన్ లాల్ ధింగ్రా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఆర్మీ కార్గిల్ సైనికుడు రాజేష్ పివ్వాల్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే.పురుషోత్తం ,లు మాట్లాడుతూ....భారత మాత గౌరవ ప్రతిష్ఠలు పెంచి,భారతదేశ ప్రియ పుత్రుడిగా మదన్ లాల్ ధింగ్రా నిలిచారని అభివర్ణించారు. మదన్ లాల్ ధింగ్రా 18 సెప్టెంబర్1883న భారతదేశంలోని అమృత్‌సర్ లో విద్యావంతులు సంపన్నమైన పంజాబీ కుటుంబంలో జన్మించాడని అతని విద్యాభ్యాసం విదేశాలలో పూర్తి చేశారన్నారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొంటున్న వినాయక్ దామోదర్ సావర్కర్, శ్యామ్‌జీ కృష్ణవర్మలతో పరిచయం కాగా వారి ప్రోత్సాహంతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నాడన్నారు.నా మాతృ భూమికి నేను నా రక్తాన్ని తప్ప మరేమీ ఇవ్వలేను అని వందే మాతరం అంటూ ఉరిశిక్షకు సిద్ధపడి భగత్ సింగ్,చంద్రశేఖర్ ఆజాద్ వంటి జాతీయతావాదులకు మదన్ లాల్ దింగ్రా స్ఫూర్తిగా నిలిచాడన్నారు.స్వతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్న మదన్ లాల్ ధింగ్రాను నాటి బ్రిటిష్ ప్రభుత్వం హత్య నేరంలో అరెస్టు చేసి 17 ఆగస్టు 1901 సంవత్సరంలో ఉరి శిక్ష విధించారన్నారు.ఆయన మరణానంతరం నాటి ప్రభుత్వం అతని జ్ఞాపకార్థంతో పోస్టల్ స్టాంపును సైతం విడుదల చేసిందని గుర్తు చేశారు.స్వాతంత్ర సమరయోధుల జీవితాలను పోరాటాలు, త్యాగాలను విద్యార్థులు స్మరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ. శ్రీనివాస్ పి.తిరుపతిరెడ్డి వై.సుధాకర్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ





## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కౌల్చారం,సెప్టెంబర్18(సూర్యరేఖ)**ప్రపంచంలో ఎక్కడైనా పూలతో పూజ చేయడం ఆనవాయితీ అయితే..మన తెలంగాణాలో పూలను పూజించే సాంప్రదాయకమైన పండగ బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా హైదరాబాద్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ .తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ అని..కుల మతవర్గ భేదాలు లేకుండా పది రోజులు జరుపుకునేటటువంటి పండగ బతుకమ్మ పండగ అని అన్నారు,పూలను పూజించి ప్రకృతిని ఆరాధించి పసుపు ముద్దని చేసి నిండు మనస్సుతో గౌరమ్మను కొలిచే నిండైన వేడుక మన బతుకమ్మ పండగ అని,తెలంగాణా ఉద్యమ సమయంలో ప్రతీ ఒక్క మహిళ పాల్గొని బతుకమ్మ ఆడుతూ ఆటపాటల్లో బోనాల ఎత్తుకుని మన తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడంతో దేశ విదేశాల్లో గుర్తింపు రావడం జరిగిందన్నారు.గత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా డిక్లర్ చేశారని అన్నారు.

# గార్లపల్లి జగదీశ్వర్ జ్ఞాపకార్థం బెల్లంపల్లి ప్రభుత్వాసుపత్రిలో సాయిభోజన్ అన్నదానం



**బెల్లంపల్లి,సెప్టెంబర్18(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గార్లపల్లి జగదీశ్వర్ జ్ఞాపకార్థం ఆయన కూతురు అల్లుడు జీగురు మాలతి నాగయ్య సహకారంతో గర్భిణులు, బాలింతలు,డయాలసిస్ రోగులు,అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,సభ్యులు,సేవకులు,దాతలు పాల్గొని అన్నదానం చేశారు.సహాయం అందించదలచిన వారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

# బెల్లంపల్లిలో గోవిజ్ఞాన పరీక్షలు



**బెల్లంపల్లి,సెప్టెంబర్18 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో గోవిజ్ఞాన పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా గోవిజ్ఞాన పరీక్షల మంచిర్యాల జిల్లా కోకన్వీనర్ గోలి శ్రీనివాస్, సభ్యులు విజయ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో గోమాత పట్ల సేవాభావం,ఆసక్తి పెంపొందించడమే ఈ పరీక్షల ముఖ్య ఉద్దేశం అని చెప్పారు.గోమాతకు ఔషధ రంగంలోనూ,ఆధునిక వైద్య శాస్త్రంలోనూ ఎంతో ప్రాధాన్యం ఉందని గుర్తు చేశారు.ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు గోమాత సంరక్షణ,అభివృద్ధి కోసం కృషి చేయాలనే స్ఫూర్తి పొందుతారని పేర్కొన్నారు.గోవుల అవసరం, సేంద్రియ వ్యవసాయం,పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గోవులు మానవాళికి ఎన్నో విధాలుగా ఉపయోగపడుతున్నందున,వాటి ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## గాలికుంటు,మూతి రోగాల నుంచి మూగజీవాలను రక్షించాలి..

### గొర్రెల,మేకల,పెంపకార్ల సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ కుమార్ యాదవ్




**నారాయణపేట,సెప్టెంబర్18 (సూర్యరేఖ)** గొర్రెలు,మేకలు తదితర మూగజీవాలకు ఈమధ్యలో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా గాలికుంటు మూతి రోగాలు,సుంకు రోగాలు,వంటి రోగాల బారిన పడి మూగ జీవాలు గొర్రెలు,మేకలు,మృత్యు వాత పడుతున్నాయని,రోగాల బారి నుండి రక్షించేందుకు జిల్లా వ్యాప్తంగా తగు మందులను అందుబాటులో ఉంచాలని,జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ అనిరుద్ కు గురువారం గొర్రెల మేకల,పెంపక దారుల సంఘం అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ కుమార్ యాదవ్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా రోగాల బారిన పడిన జీవాలను కాపాడేందుకు డాక్టర్లను మందులను అందుబాటులో ఉంచాలని కోరారు.ఈ మధ్య కాలంలో చాలా గ్రామాలలో గాలికుంటు మూతి రోగాలు సుంకు రోగాల బారినపడి చాలా జీవాలు చనిపోవడం కారణంగా గొర్రెల మేకల పెంపకం దారులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల నారాయణపేట మండల పరిధిలోని బొమ్మన్ పాడు గ్రామములో ఎలుగుబంటి దాడిలో 25 గొర్రెపిల్లలు మరణించాయని,ధన్వాడ మండల పరిధిలోని హనుమన్ పల్లి గ్రామంలో వ్యవసాయ పొలాల్లో ఉన్న కలుషితమైన నీటిని తాగి 50గొర్రెలకు పైగా మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.కావున గొర్రెలను మేకలను మూగ జీవాలను కాపాడేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికతో ఉండాలని,జీవాలన్నిటికీ బీమా కల్పించాలని కోరారు.లేని పక్షంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూను కుంటామని తెలియజేశారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు కనకప్ప గోవిందు మల్లేష్ నాగరాజు హనుమంతు లేసు నాగప్ప,ఆశప్ప,తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో మునిగి గ్రామ పంచాయితీ కార్మికుడు మృతి..





**రామాయంపేట,సెప్టెంబర్18(సూర్యరేఖ)**మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో దుర్ఘటన చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన అనుముల నర్సింలు (35)కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.నర్సింలు తండ్రి దుర్గయ్య (38) కూడా గత ఇరువై ఏళ్లుగా గ్రామపంచాయతీ లేబర్‌గా పనిచేస్తున్నారు.ప్రతి రోజు మాదిరిగానే గురువారం ఉదయం ఆరుగంటలకు నర్సింలు పంచాయతీ పనులకు వెళ్లాడు.అనంతరం ఉదయం 7.30 గంటలకు తన భార్య నవనీతకు ఫోన్ చేసి గ్రామ శివారులోని ఊరుకుంట వద్ద బోరు మోటారు నడవకపోవడంతో అది చూసేందుకు వెళ్తున్నట్లు తెలిపాడు.ఈ క్రమంలో మోటారు పరిశీలించే ప్రయత్నంలో లోతైన నీటిలో మునిగి శ్వాస ఆడక మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు శవాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గురుబ్రహ్మ 2025 అవార్డు అందుకున్న మోకనపల్లి బద్రి



**మందమర్రి,సెప్టెంబర్18(సూర్యరేఖ)** ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన గురు బ్రహ్మ 2025 అవార్డ్స్ ను మందమర్రి పట్టణానికి చెందిన మోకనపల్లి బద్రి అందుకున్నారు.జిల్లా కేంద్రం లోని మంచిర్యాల గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల కు, జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ ఆదికారులకు ట్రస్మా ఆధ్వర్యంలో శుక్రవారం గురు బ్రహ్మ 2025 అవార్డ్స్ ప్రధానం చేశారు.మందమర్రి మండలంలో హిందీ ఉపాధ్యాయుడిగా విద్యా వ్యవస్థకు ఎనలేని కృషి చేసిన మోకనపల్లి బద్రి వందలాదిమంది ఉపాధ్యాయుల కారతాళ్వల ధ్వనుల మధ్య గురుబ్రహ్మ 2025 అవార్డును అందుకున్నారు. కేవలం ఉపాధ్యాయుడు గానే కాకుండా ఉపాధ్యాయుల ఐకమత్యం కొరకు (టిపిటిఎఫ్) తెలంగాణ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ లో మందమర్రి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఎంతోమంది ఉపాధ్యాయులకు బాసటగా నిలిచారు. తను చదివిన చదువు ఎంఏ జర్నలిజం పట్టాకి న్యాయం చేయాలనే దృఢ సంకల్పం తో ప్రస్తుత సమాజంలో ప్రజలు అనుభవిస్తున్న పేదరికాన్ని, పాలకులకు ప్రభుత్వానికి తెలియ పరుస్తూ తన కలాన్ని వినిపిస్తున్నాడు. కలం వారధిగా ఆయన ప్రతిభను గుర్తించి డెమక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పింది.అలాగే తన ఉత్తమ ప్రజా చైతన్య వార్తలను గుర్తించిన డీజే ఎఫ్ 2023 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందించి సత్కరించింది. ఉపాధ్యాయుడిగా జర్నలిస్టుగా ఏ రంగంలో కాలిడినా ఆ రంగానికి వన్నె తెచ్చే ప్రతిభావంతుడిగా బద్రి నిలిచాడు.ఈ సందర్భంగా మోకనపల్లి బద్రి మాట్లాడుతూ... పొద్దంతా పనులకు వెళ్లే వయోవృద్ధులకు చదువు నేర్పాలనే ఉద్దేశంతో ఆనాటి ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమాలకు ఆకర్షితుడై పెద్దవారికి రాత్రింబవళ్లు విద్యాబోధన అందించే వాడినని చిన్ననాటి మిత్రుల సహకారంతో ఉపాధ్యాయుడిగా సేవలందించాలనే ఆకాంక్షతో తన పయనం మొదలైందని ఆనాటి నుండి ఈనాటి వరకు నాకు అన్ని విధాల సహకరిస్తున్న మిత్రులకు, కుటుంబ సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య,ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్,ట్రస్మా రాష్ట్ర నాయకులు రాపోలు విష్ణువర్ధన్ రావు,సురభి శరత్ కుమార్ యార్లగడ్డ బాలాజీ,రాం వేణు అఖిలేందర్ సింగ్,బద్ధం పురుషోత్తంరెడ్డి, డేనియల్ రాజ్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు గోనె భాగ్యలక్ష్మి,ట్రస్మా పట్టణ అధ్యక్షుడు కొమ్ము దుర్గాప్రసాద్,వివిధ మండలాల అధ్యక్షులు సుమారు 700 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత యాంటీ డ్రగ్ సోల్జర్స్ గా పని చేయాలి






**డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి..**
**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్..**
**స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి**

**నారాయణపేట,సెప్టెంబర్18(సూర్యరేఖ)** నేటి యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి భావితరాలకు బంగారు బాటలు వేసేందుకు యాంటీ డ్రగ్స్ సోల్జర్స్ గా పని చేయాలని,నారాయణపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్,స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,లు తెలిపారు.గురువారం ఉదయం డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం విద్యార్థి సేన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థులతో మహార్యాలీనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్,స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,లు ముఖ్యఅతిథులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారం అవుతుందని,ఈ అలవాటు వ్యక్తి గత ఆరోగ్యం మాత్రమే కాదు, కుటుంబం,సమాజం మొత్తాన్ని దెబ్బతీస్తుందని యువత భవిష్యత్తు కోసం అందరం కలిసికట్టుగా పోరాడాలని పోలీస్ విభాగం మాదక ద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటుందని,తల్లిదండ్రుల తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఎవరైనా డ్రగ్స్ బారిన పడిన రవాణా చేస్తున్న,అమ్మిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100కి లేదా1908 టోల్ ఫ్రీనెంబర్లకు సమాచారం ఇవ్వాలని,ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి,అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి తెలిపారు. డ్రగ్స్ గంజాయి వంటి వాటికి దూరం గా ఉండి,నారాయణపేట జిల్లాను డ్రగ్స్ రహిత, జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎస్పీ కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ పై కఠినంగా పనిచేస్తుందని చట్టపరమైన చర్యలతో పాటు ప్రజల్లో చైతన్యం కలిగించడమే ముఖ్య లక్ష్యం అని,ఇలాంటి విద్యార్థి ర్యాలీలు సమాజంలో మార్పు తీసుకొస్తాయని పేర్కొన్నారు. గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఇది కేవలం ఆరో గ్యాన్ని మాత్రమే కాదు మీ కుటుంబాన్ని మీ కలలను నాశనం చేస్తుందని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి,డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కొరకు అందరు పాటుపడాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ డ్రగ్స్ ఫ్రీ అవగాహన కోసం విద్యార్థులు డ్రగ్స్ మానుకోవడంపై రూపొందించిన పోస్టర్లు ప్లకార్డులు నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్ ఎక్సైజ్ ఎస్ ఐ రాముడు,ఎక్సైజ్ ఎస్ఐలు స్థానిక ప్రజా ప్రతినిధులు,విద్యార్థి సేన ఆర్గనైజేషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి



**నారాయణపేట,సెప్టెంబర్18(సూర్యరేఖ)**గ్రామ పంచాయతీ కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామములో గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్యరెడ్డికి గురువారం సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బల్ రామ్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను రెగ్యులర్గా ఇవ్వక పోవడం వల్ల పంచాయితీ కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని,కనీస అవసరాలు తీరడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పూను కుంటామని తెలిపారు.ఈ వినతి పత్రంఅం దజేసిన వారిలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు డి.కృష్ణయ్య కిష్టప్ప నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

### పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి..

**జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ శీను**




**నారాయణపేట,సెప్టెంబర్18 (సూర్యరేఖ)** పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.శీను అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వ్యవసాయ,మార్కెటింగ్,ప్రణాళిక శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అవసరమైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రైతులకు మద్దతు ధర (ఎం ఎస్ పి)కింద తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం,చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అలాగే పత్తి మార్కెటింగ్ సీజన్2025-26లో జిల్లా సగటు దిగుబడి అంచనాకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్టు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కమిటీ మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం,అంచనా ఉత్పత్తి వివరాలు సేకరించి వాస్తవికంగా సగటు దిగుబడిని లెక్కించనుందని తెలిపారు.రాష్ట్ర సగటు కంటే 10శాతం మించితే ప్రత్యేక ధ్రువీ కరణతో మాత్రమే ఆమోదం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు సహకరించి కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా విని యోగించుకోవాలని ఆయన కోరారు.అనంతరం సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావే శంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ డీఆర్డిఓ మొగులప్ప డిపీఎం సుధాకర్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ట్రస్మా ఆధ్వర్యంలో గురు బ్రహ్మ అవార్డ్స్ ప్రధానోత్సవం..

**ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు,మండల విద్యాశాఖ అధికారులకు అవార్డ్ ప్రధానం..**
**ట్రస్మా జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య**







**మంచిర్యాల,సెప్టెంబర్18(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు,జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులకు ట్రస్మా ఆధ్వర్యంలో గురు బ్రహ్మ 2025 అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ భాస్కర్,గౌరవ అతిథులుగా మంచిర్యాల జిల్లా డిస్టిక్ ట్రాన్స్ పోర్ట్ అధికారి సంతోష్ కుమార్,ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి,ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు,కోట ఇనిస్టిట్యూట్ డి. అంజిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంచిర్యాల ట్రస్మా జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య మాట్లాడుతూ...ట్రస్మా సంఘంలో సుమారు150 పాఠశాలల సభ్యత్వం ఉండగా 120 పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా గురు బ్రహ్మ 2025 అవార్డుతో సన్మానించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులను కూడా సన్మానించడం జరిగిందనీ వారు తెలిపారు.గత 15 సంవత్సరాలుగా ట్రస్మా ప్రైవేటు ఉపాధ్యాయులకు విద్యా పురోగతి కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని,ప్రతి సంవత్సరం తమ ఉపాధ్యాయులను సన్మానించుకుంటున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ పోలీస్ ఏ. భాస్కర్ హాజరై జిల్లాలోని అన్ని బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ కమిషనర్ పోలీస్ భాస్కర్ మాట్లాడుతూ... నేడు రాష్ట్రంలో దేశంలో విద్యావంతులను తయారుచేసిన గొప్ప పాత్ర ఉపాధ్యాయులదని కొనియాడారు.అనంతరం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ...ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలల బలోపేతానికి,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ట్రస్మా చేస్తున్న కృషిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్,ట్రస్మా రాష్ట్ర నాయకులు రాపోలు విష్ణువర్ధన్ రావు,సురభి శరత్ కుమార్, యార్లగడ్డ బాలాజీ, రాంవేణు,అఖిలేందర్ సింగ్, బద్ధం పురుషోత్తం రెడ్డి,డేనియల్ రాజ్,జిల్లా గౌరవ అధ్యక్షురాలు గోనె భాగ్యలక్ష్మి ట్రస్మా పట్టణ అధ్యక్షుడు కొమ్ము దుర్గాప్రసాద్,వివిధ మండలాల అధ్యక్షులు సుమారు 700 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోల్డ్ షోటో షూట్‌తో పిచ్చెక్కిస్తున్న దిశా పటాని






# బడ్జెట్ విషయంలో ఎన్నో కష్టాలు పడ్డాను

తమిళ నటుడు విజయ్ ఆంటోని "భద్రకాళి' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. రీసెంట్‌గా మార్గాన్ సినిమాతో మెప్పించిన ఆయన మరోసారి సత్తా చాటేందుకు బలమైన కథతో రానున్నారు. 'అరువి' ఫేమ్ అరుణ్ ప్రభు దర్శకత్వంలో విజయ్ ఆంటోని హీరోగా, తృప్తి రవీంద్ర, రియా హీరోయిన్లుగా నటించిన చిత్రం 'భద్రకాళి'. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోని సమర్పణలో రామాంజనేయులు జవ్వాజీ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న రిలీజ్ కానుంది. తెలుగులో సురేశ్‌బాబు విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో పలు విషయాలను విజయ్ ఆంటోని పంచుకున్నారు. 25వ సినిమాగా భ్రదకాళి రానుంది. నంబర్ మాత్రమే మారింది. కానీ, నేను ప్రతి సినిమాకు ఒకే విధంగా పనిచేశాను. అయితే, ఈ సినిమాకు నిర్మాతకు నా కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో నిర్మించాను. ఈ క్రమంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాను. ఒక నిర్మాతగా ఈ మూవీ కోసం చాలా ఇబ్బందులు పడ్డాను. నా వెనకాల ఎవ్వరూ లేరు. ప్రతి రూపాయి నేను మాత్రమే ఖర్చు పెట్టాలి. సుమారు 15 నెలల పాటు ఎంతగానో శ్రమించాను. సినిమా విడుదలకు సంబంధించిన వ్యాపార లావాదేవీలు, వడ్డీలు వంటి విషయాలను చూసుకునే క్రమంలో కొన్ని ఒత్తిళ్లు వచ్చాయి. కానీ, వాటిని అధిగమించి సినిమా కోసం పనిచేశాను. అయితే నిర్మాత సురేశ్‌బాబుతో మంచి స్నేహం ఉంది. మార్గన్ మూవీని తెలుగులో ఆయనే విడుదల చేశారు. మరోసారి వారితో కలిసి ప్రయాణం చేస్తున్నాను. సుమారు 300కు పైగా థియేటర్స్‌లో భద్రకాళి విడుదల చేస్తున్నారు. అని ఆయన అన్నారు.

# పవన్ కల్యాణ్ ఓజీ.. ట్రైలర్ రిలీజ్ ఎప్పుడంటే?

పవన్ కల్యాణ్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం ఓజీ. ఈ మూవీకి సుజిత్ దర్శకత్వం వహించారు. ముంబై బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించిన ఈ చిత్రం థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయిపోయింది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్‌ను రివీల్ చేశారు. ఓజీ ట్రైలర్‌ను సెప్టెంబర్ 21న ఉదయం 10 గంటల 8 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఓజీ పోస్టర్‌ను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. కాగా 1980–90లో ముంబై బ్యాక్ డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో ఈ మూవీని తెరకెక్కించారు. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా కనిపించనుంది. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్రలో నటించారు. ఈ సినిమాను డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో డీవీవీ దానయ్య నిర్మిచారు. ఈ చిత్రానికి ఎస్ఎస్ తమన్ సంగీతమందించారు.

భారీగా టికెట్ ధరల పెంపు..

పవన్ కళ్యాణ్ హీరోగా వస్తోన్న ఓజీ సినిమా టికెట్ ధరలను భారీగా పెంచేశారు. ఏపీలో ఏకంగా బెనిఫిట్ షో టికెట్ ధరలను రూ.1000 రూపాయలు వసూలు చేసుకునేందుకు అనుమతులిచ్చారు. అర్ధరాత్రి ఒంటిగంటకు బెనిఫిట్ షోలు ప్రదర్శించుకోవచ్చని ఆదేశాలు జారీ చేశారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై రూ.125 పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించారు. మల్టీప్లెక్స్‌ల్లో ఒక్కో టికెట్‌పై రూ.150 పెంపునకు అనుమతులు జారీ చేశారు. సినిమా రిలీజైన రోజు నుంచి పది రోజుల పాటు ఈ టికెట్ ధరలను పెంచుకోవచ్చని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. గతంలో లేని బెనిఫిట్ షోలకు ఇప్పుడు అనుమతులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. పవన్ కల్యాణ్ సినిమా కావడంతోనే బెనిఫిట్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది.




# 'కల్కి 2' నుంచి తప్పుకున్న దీపికా పదుకొనే.. అధికారికంగా ప్రకటించిన చిత్రబృందం



టాలీవుడ్ నుంచి రాబోయే ప్రెస్టీజీయస్ ప్రాజెక్టులలో కల్కి 2 ఒకటి. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం కల్కి సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ప్రభాస్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించగా.. దీపికా పదుకొనే, దిశా పటాని కథానాయికలుగా నటించారు. కమల్ హాసన్ విలన్‌గా నటించగా.. అమితాబ్ బచ్చన్, దుల్కర్ సల్మాన్, శోభన తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మించింది. అయితే ఈ సినిమాకు పార్ట్ 2 త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక షాకింగ్ న్యూస్‌ను చిత్రబృందం వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్ నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొనే తప్పుకున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించింది. కల్కి 2 సినిమాలో దీపికా పదుకొనే భాగం అవ్వట్లేదని అధికారికంగా ప్రకటిస్తున్నాం. చాలా విషయాల్లో పరిశీలించిన తర్వాత తమ పార్ట్‌నర్‌షిప్ నుంచి విడిపోవాలని నిర్ణయించుకున్నాం. పార్ట్1 సినిమా చేయడానికి చాలా దూరం ప్రయాణించినప్పటికీ మా మధ్య భాగస్వామ్యం కుదరలేదు. కల్కి వంటి సినిమాలకు నిబద్ధత చాలా అవసరం. ఆమె భవిష్యత్‌లో మరెన్నో సినిమాలు చేయాలని మేము శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అంటూ వైజయంతీ మూవీస్ రాసుకోచ్చింది.



# ఉపేంద్రకి బర్త్‌డే విషెస్ తెలిపిన 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీమ్

యువ కథానాయకుడు రామ్ పోతినేని హీరోగా మహేశ్‌బాబు.పి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాలో కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ముఖ్యపాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు ఆయన బర్త్‌డే సందర్భంగా ఉపేంద్రకి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. 'ఆంధ్రా కింగ్ తాలూకా' నుంచి కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో ఉపేంద్ర తన నిజ జీవితానికి తగ్గట్టే సూపర్‌స్టార్‌గా, ఆంధ్ర కింగ్ సూర్యకుమార్ పాత్రలో నటిస్తున్నారు. ఆయన అభిమానిగా రామ్ పోతినేని కనిపించనున్నారు. రావు రమేశ్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేశ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తుండగా.. వివేక్ %-% మెర్విన్ సంయుక్తంగా సంగీతం అందిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,